# సత్యానుసరణ

శ్రీ శ్రీ ఠాకూర్ అనుకూల చంద్ర

ప్రకాశకులు : శ్రీ అమరేంద్రనాథ చక్రవర్తి
సత్‌సంగ్ పబ్లిషింగ్ హౌస్
పో : సత్‌సంగ్, దేవఘర్
(ఎస్.పి.)

సర్వహక్కులు ప్రకాశకులవే

అనువాదము : శ్రీ ముచ్చేటి సుబ్బారావు
సవరణ : సత్సంగ్ విహార్ హైదరాబాద్

ముద్రణ కర్త :
పునర్ముదణ
సత్సంగ్ విహార్,
హైదరాబాద్.



## సూచన

పరమ ప్రేమమయులు శ్రీశ్రీ ఠాకూర్ అనుకూలచంద్ర యొక్క ప్రియాతి ప్రియభక్తులలో నొకరైన శ్రీ అతులచంద్ర భట్టాచార్య పాబ్న (PABNA) నుండి స్థానాంతరమునకు ఉద్యోగరీత్యా బదిలీ అయినపుడు రానున్న బాదాకరమగు గురు వియోగమునకు మిక్కిలి కృంగి కళ్ళ నిండ నీరు నింపుకొని ప్రార్థన చేయగా శ్రీశ్రీ ఠాకూర్ స్వహస్త లిఖితములైన అమృత సందేశములను భక్తునికి అన్ని విధముల మార్గదర్శకము లగునట్లు, దివ్యభావ ప్రేరణములగునట్లు ప్రసాదించిరి. ఇది (బంగాళా) వంగవత్సరము 1316 (1910 AD)లో శ్రీశ్రీ ఠాకూర్ 22 ఏండ్ల ప్రాయమున నున్నప్పుడు జరిగిన విషయము. ఈ అమృత వాక్కుల నన్నింటిని శ్రీశ్రీ ఠాకూర్ ఏకరాత్రి కాలమున లిపిబద్ధము చేసిరి. భక్తుని ప్రార్థన దివి నుండి భువికి మందాకినీ పుణ్యధారను తెచ్చినది. మందాకినీ సలిలధార భక్తునకు యుగ యుగాలుగా జనన మరణ వలయము గుండ పరిభ్రమించు జనావళికి అమృతత్వమును కలుగజేయును.

వంగవత్సరము 1325 (1918 ) నుండి ఈ దివ్యసందేశములు “సత్యానుసరణ” మనెడి పుస్తకమునందు ముద్రితములై లభించుచూ వచ్చుచున్నవి. క్రీ.శ. 1950 లో ఈ పవిత్ర సందేశములు ఆంగ్లములో అనువదింపబడెను.

ఈ తెలుగు పుస్తకము మూలగ్రంథము యొక్క స్వేచ్ఛానువాదము మాత్రమే.

భారతీయులకు అమూర్తభగవానుడు ఎప్పుడు అనంతుడని రూపకల్పన చేయబడెనో నాటినుండి భారతదేశ పతన (degeneration) మారంభమైనది. ఋషులను విస్మరించి ఋషి వాక్యములను పూజించు నాచారము ప్రబలినది.

భారతీయులారా! భావి శుభేచ్ఛ గలదేని సాంప్రదాయ గత వైషమ్యముల మరచి పూర్వప్రవక్తల నందరిని గౌరవ భావముతో చూడుడు – సజీవమూర్తి యగు మీ సద్గురువునో, భగవానునో అనుసరించి వారి పట్ల ఆసక్తి (attached) గలిగియుండుము – ఆతని నెవరు ప్రేమింతురో వారినే ఆప్తులుగా స్వీకరింపుడు. కారణమేమన పూర్వ ప్రవక్తల గొప్పతనము, ఔన్నత్యము, సంతరించుకొనియే వర్తమాన గురువు లవతరించెదరు.

ధనము, మానము, కీర్తి మొదలగునవి ఆశించి నన్ను దేవునిగానో గురువుగానో భావించి భక్తుడవుకాకుము మోసపోయెదవు. జాగ్రత్త! నీలో దైవత్వము, (గురుత్వము) మేల్కొననిదే గురువుగాని, కేంద్రముగాని నీకేమీ యుండదు. మోసపుచ్చుచూ మోసపోయెదవు.

# సత్యానుసరణ

ప్రప్రథమముగా మనము దుర్బలతకు విరుద్ధముగా యుద్ధము చేయవలయును. సాహసివి, వీరుడవుకావలెను. పాపము యొక్క జాజ్వల్యమానమైన ప్రతిబింబమే దౌర్బల్యము. తరిమి వేయుము, రక్తపిశోషణకారి ఈ కృంగ దీయు VAMPIRE ని సాధ్యమైనంత త్వరలో తరిమి వేయుము. నీవు సాహసవని స్మరించుము నీవు శక్తి తనయునినని స్మరించుము. పరపిత

* Vampire : ఒక జాతి గబ్బిలము. ఇవి నిర్వి వాదముగ పడుకొనే జంతువుల రక్తమును పీల్చి వేయును.



సంతామని స్మరించుము. నిష్కపటివి కమ్ము. ఆపై ధర్మరాజ్యములో ప్రవేశించు యోగ్యత లభించినట్లు నీకు తోచును.

ఏ మాత్రము దౌర్బల్య మున్నను నీవు పూర్తిగా నిష్కపటివి కాలేవు. నీ మనస్సు, మాట ఒకటి కానంతవరకు నీలోని మురికి దూరము కాదు.

మనస్సుకి, మాటకి పొందు కుదిరినచో మదిలోన మురికి పెరుగదు. గుప్తముగా లోన దాగియున్న మురికి భాషద్వారా పైకి తేలును, పాపము (దాని)లో గూడు కట్టుకొన జాలదు.

విపలత యెన్నటికి దౌర్బల్యము కాదు; కాని ప్రయత్నించకపోవుటే దౌర్బల్యము. నీవు ఏ కొంచెమైన చేయుటకు మనసా ప్రయత్నించి

విఫలుడవైనను ఫరవాలేదు. దానివలన హానియు లేదు. కాని ప్రయత్నమును విడువక, అనవరతము అప్రమత్తుడవై యుండుము. ఆ నిష్కళంక ప్రయత్నమే నీకు ముక్తి మార్గమును చూపును.

దుర్బల చిత్తులు, నిత్యశంకితులు వారెప్పుడు విశ్వసింపరు. ఏ ఒక్కదానిని నిస్సంకోచముగా అనుసరింపరు. నమ్మకమును గోల్పోయి యుందురు. కనుక వారు సాధారణముగా రుగ్మతతో, కుటిలతతో, కాముకతతో ఇంద్రియ పరవశులై యుందురు. వారి జీవితమెప్పుడు జ్వాలామయమై యుండును. చివరకు అశాంతితో సుఖ దుఃఖములో మునిగిపోవుదురు. ఏది సుఖమో, ఏది దుఃఖమో, చెప్పలేక పోయెదరు. అడిగినచో "దీనితో



యేమగును అనుచూ, అశాంతిగా రసహీనులై జీవనక్షయులై పోవు చుందురు.

దుర్బల హృదయమున ప్రేమకు, భక్తికి తావులేదు. పరుల దుస్థితిని కని తమకట్టి దుస్థితి సంభవించునేమో యని భయముతో కృంగెదరు. పరుల బాధలు చూచి అట్టివి తమకు కూడా తప్పవేమోయని తపన చెందెదరు. పరుల మృత్యువు నాలకించి తామొకనాడు చావక తప్పదు కదా యని కృశించిపోదురు. ఇవన్నియు దౌర్బల్యమునకు గుర్తులే. కాని ధీరులెన్నడు అట్టి పరిస్థితులకు తలవంచరు. వాటిని పరిష్కరించు మార్గములను, అన్ని అవస్థలయందు ఎలాంటి విధ్వస్తము కాకుండా సబలులు బుద్ధుని వలె ప్రేమతో ఉపాయముల నన్వేషింతురు. అవియే



సబలహృదయము యొక్క తార్కాణము.

నీవు పిరికివాడనని ఎన్నడూ పలుకవద్దు. కాపురుషుడనని, దుష్టాత్ముడనని నిన్ను నీవు కించపరచుకొనవద్దు. పరమ పితను. గనుము. – "నేను నీ తనయుడను – మరి నాలో మౌఢ్యముగాని, దౌర్భల్యముగాని లేదు. నేనిటుపై భీరువను కాను. ఇంకెన్నడూ నిన్ను మరచి నరకము వైపు అంగలేయను. మరి మీ జ్యోతికి పెడమొగము పెట్టి "చీకటి" "చీకటి" అని ఛీత్కారము చేయను" అని నొక్కి వక్కాణింపుము.

❖❖❖❖❖

చేసిన తప్పుకై పశ్చాత్తాపము చెందుము; కాని మరొకసారి అట్టి తప్పు చేసి పశ్చాత్తాపపడవలసిన ఆగత్యమును కొని



తెచ్చుకోవదు.

చేసిన పాపమునకు పశ్చాత్తాప పడినచో పరమపిత నిన్ను తప్పక క్షమించును. నీ హృదయమున కలుగు దివ్య పరిణామమే పరమపిత కరుణకు తార్కాణముగా భావింపుము. ఆ పరమపిత క్షమాగుణము నీ హృదయమున జనించిన అపూర్వ శాంతి ద్వారా నీకు అవగతము కాగలదు. ఆ భావమే నిన్ను ప్రసన్నముగా, ప్రశాంతముగా, వినమ్రముగా నుంచుటకు మిక్కిలి తోడ్పడును.

ఒక్క విషయము గుర్తుంచుకొనుము. చేసిన తప్పునకు పశ్చాత్తాపము చెంది అదే తప్పు మరల చేసినచో ఆ వ్యక్తి వెంటనే గొప్ప దుర్గతి నొందును; పతితుడగును.

మాటలచే పశ్చాత్తాపము అసలు పశ్చాత్తాపమే కాదు. ఇంకను అది మానసిక పశ్చాత్తాపమునకు అంతరాయమును కలిగించును. నిజమైన పశ్చాత్తాపము పలువిధముల స్పష్టముగా వ్యక్తమగును.

❖❖❖❖❖

కామినీ కాంచన ఆసక్తి వలననే మనుష్యుడు సంసారమున బాధలకు గురియగుచున్నాడు. సాధ్యమైనంత మేరకు వీటికి దూరముగా నుండుట మంగళప్రదము.

భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస కూడ ప్రతి ఒక్కరినీ కామినీ – కాంచనములకు దూరముగా నుండవలసినదిగా మిక్కిలి హెచ్చరించెను.



కామిని నుండి కామము తీసివేసినచో ఆమె అమ్మ (తల్లి) గా మారును. విషము అమృతముగా రూపొందును. మరి అమ్మ కేవలము అమ్మయే కాని – కామిని కాదు.

“మా” చివర “గీ” చేర్చి భావించినచో సర్వనాశమే సంభవించును. జాగ్రత్త! “మా”ను “మాగీ” అని భావించి మరణింపకుము. (మా = తల్లి; మాగీ = పతిత).

ప్రతివాని తల్లి అందరికి తల్లియే. అనగా ప్రపంచమునకే తల్లి. ప్రతి స్త్రీ తన తల్లియొక్క మారురూపమే కాని మరియొకటి కాదు. ఈ విధముగా భావింపవలెను.

మాతృభావము హృదయమున లేనపుడు స్త్రీలను స్పృశించుట తగదు. ఎంత దూరముగా



నుంటే అంత మంచిది. వారి ముఖము చూడకుండా ఉండుట ఇంకను మంచిది.

‘‘నా క్రామక్రోధములు పోకుండా యున్నవి; ఏమి చేయుదును?” అని అరిచినంత మాత్రమున అవి ఎప్పుడు పోవు. కామక్రోధముల వాసనలులేని ఆలోచనలకు, కార్య కలాపములకు అలవాటు పడవలెను. క్రమముగా ఈ మంచి అలవాటు గట్టిపడి అహంకారమును, కోరికలను దూరముగా నుంచును. అప్పుడు మనస్సు వాటిని విస్మరించి వినిర్మలమగును.

కామక్రోధ జనిత భావనలు మనసున మొలవనిచో అవి ఎట్లు వ్యక్తపడగలవు? దాని కొకటే ఉపాయము – ఎల్లప్పుడు విశాల



భావముతో సత్కార్య కలాపములందు నిమగ్నుడవుకమ్ము.

“సృష్టి తత్త్వ, గణితశాస్త్రము, రసాయనిక శాస్త్రము, మొదలగు విచారణ కామరూప శత్రువును అణచి వేయగలవు.

కామినీ కాంచన సంబంధమైన ఏవిధమైన ఆలోచనలు వాటిపై ననురక్తిని పెంచును. అందుచే అట్టి ఆలోచనలకుగాని, ఆలాపములకు గాని ఎంత దూరముగ నుండిన అంత మంచిది.

❖❖❖❖❖

సంకోచమే దుఃఖము; వ్యాకోచమే సుఖము (Contraction is sorrow; Expansion is joy) దేని వలన హృదయమున దౌర్బల్యము, భయము పుట్టునో దానియందే సంతోషము లోపించును.

ఆనందమునకు కొరత ఏర్పడును; అదే దుః ఖమని చెప్పబడును.

కోరినది పొందకపోవుటే దుఃఖము; కనుక దేనినీ కోరకుము. అన్ని పరిస్థితులకు సర్దుకుపొమ్ము. అట్లయిన దుఃఖము నిన్నేమి చేయగలదు?

పుట్టుకచే ఎవరునూ దుఃఖభాగులు కారు. దుఃఖము యెవరికైనను, ప్రకృతి గతముకాదు. తలచుకున్నచో దానిని ఆవలకు వేయవచ్చును.

పరమపిత నిట్లు ప్రార్థింపుము – "నీ యిశ్చయే శుభప్రదము; ఏది నాకు మంగళప్రదమో నేనెరుగను. నాలో నీ యిశ్చయే పూర్తియగుగాక. దానికొరకు నీవు రాజీపడుము. అప్పుడు ఆనందముగా యుండగలవు; దుఃఖము



నిన్నంటదు. పరుల దుఃఖమునకు కారకుడవు కాకుము. నీ దుఃఖమున కెవ్వరూ కారకులవరు.

దుఃఖము కూడ ఒక విధమైన బాధయు. సుఖము కూడ ఒకవిధమైన భావము. అ భావము లేదా కోరిక యొక్కభావమే దుఃఖము. వేయి విధముల నీవు శ్రమించి సేవచేసినను ప్రపంచములోని దుఃఖమును దూరము చేయలేవు. మనస్సు నుండి లేదనెడి భావము తీసివేయనంత వరకు ప్రపంచ దుఃఖము అంతరింపదు. ధర్మమెుక్కటే దీనికి తరుణోపాయము (సాధించగలదు).

❖❖❖❖❖

సాధనలో ముందంజ వేయదలచినచో కపటమును విడువుము.



కపటి నలుగురిలో పేరు పొందదలచి తనను తానే మోసపుచ్చుకొనును. తగినంత నమ్మకము తనకు లేనందున కపటి ఇతరుల యెుక్క యదార్థ (కానుకను) కూడ గోల్పోవుచున్నాడు.

నీవు లక్ష మాటలు పలికినను స్వయముగా నీలో సంస్కారము లేనపుడు నీకు నిజమైన ఆనందము ఎన్నటికీ లభించదు.

కపటి పలుకులలో అంతఃకరణధర్మము గోచరించదు. మాటల కుండవలసిన మానసిక సంస్కృతి, అనుభూతి వానిలో వ్యక్తపడవు. అందుచే వాని ముఖములో ఆనందమైన మాటలు మాటలాడునపుడు కూడ బొమ్మలు ముడివడి ముఖము చిట్లించుకొని యున్నట్లు తోచును.



(ఉల్లాసరహితమై) మనసున ప్రేమలేని మాటల వలన ప్రయోజనమేమి? భావస్ఫూర్తి హృదయ కుహరము నుండి రాదు.

కపటికి అమృతమయజలము కేవలము తిక్తలవణమయముగా దోచును. అందుచే నతదు ఆ తీరము చెంతకు వెళ్ళినను దాహము తీర్చుకొనలేదు.

సరళవ్యక్తి చాతకపక్షివలె కండ్లను (ఊర్ధ్వము) వైపు త్రిప్పును. కపటి రాబందువలె క్రిందివైపే దృష్టినుంచును. చిన్నవాడవు అయిన ఫరవాలేదు. కాని లక్ష్యము ఉన్నతమైనది కావలెను. పెద్దవాడవై, మరియు ఉచ్చముగాయుండిరాబందువలె క్రిందిచూపు గలిగియుండిన ప్రయోజనమేమి?

కనుక కపటివి కాకుము. ఒకరిచే వంచింపబడకుము, ఇతరులను వంచింపకుము.

*****

పరుల తప్పులనెంచు ప్రవృత్తి మనస్సులో మొలకెత్తినచో అది ఆ తప్పులను తెచ్చి తనలో గూడు కట్టుకొని యుంచును. ఇదియొక నగ్నసత్యము. అప్పుడే కాల యాపన జేయక ఆపాప ప్రవృత్తిని త్రుంచి, త్రెంచి ఊడ్చి, పూడ్చివేసి శుద్ధి చేయుటలోనే శుభముకలదు. లేనిచో సర్వము నష్టమగును.

నీ దృష్టి కేవలము ఒకరి చెడునే చూచుట వలన నీవెప్పుడు యెవరిని ప్రేమింపజాలవు. సత్యమును కనలేని వాడెన్నటికీ సత్యముగా



నుండజాలడు.

నీ మనస్సెంత నిర్మలముగా నుండిన నీ చూపుఅంత నిర్మలముగా నుండును. అప్పుడు ప్రపంచమంతయు నీ కండ్లెదుట నిర్మలముగా ప్రకటితమగును.

నీవు దేనిని చూచిన ప్రతిదానిలో అన్నింటికన్న మొదలు దానిలో గల మంచిని చూచేప్రయత్నము. శక్తివంచన లేకుండ ప్రయత్నింపుము. ఈ అలవాటు ప్రతి నరమునందింకించుకొనుము.

నీ నోరు సవ్యముగా మాటలు పలుకలేనిదై ఇతరుల మంచి పొగడనొల్లని దైనచో ఎవరిపై నెట్టి యభిప్రాయమును వ్యక్తపరచకుము. నీలో నీవే సంకుచిత స్వభావమును నిందించు



కొనుటకు ప్రయత్నింపుము. భవిష్యత్తులో నట్టి అపసవ్యబుద్ధి నీలో పొడ చూపకుండ జాగ్రత్తపడుము. అట్టి అనుచిత బుద్ధిని పరిత్యజింప దృఢ సంకల్పుడవు కమ్ము.

పరనిందవలన తాను కళంకితుడగును. పరుల గుణగానము వలన తన గుణములు, స్వభావము తనకు తెలియకుండగనే మెరుగుపడును.

అట్లని స్వార్థబుద్ధితో పరులను పొగడ కూడదు. అది ముఖస్తుతి మాత్రమే యగును. సాధారణముగా అట్టి సందర్భములందు మనస్సుకి, మాటకి పొత్తుకుదరదు. కనుక ఇది చాల చెడ్డది. దీనివలన స్వతంత్ర భావ వ్యక్తీకరణకు చోటుండదు. అట్టి శక్తిని



గోల్పోయినట్లే.

*****

దేనిపై సర్వమునాధారపడి యున్నదో అదియే ధర్మము ఆయనే పరమపురుషుడు. ధర్మమనేక మెన్నటికీ కాదు. అది నిత్యైకము. దానిలో వివిధత్వము లేదు.

మతము లనేకము లుండుగాక – మనుష్యులెందరో మతములు కూడ అన్నియే కావచ్చును. అయినను ధర్మమనేకము కాదు.

హిందూ ధర్మము, ముసల్మాన్ ధర్మము, క్రీస్తు ధర్మము, బౌద్ధ ధర్మము మొదలగువాటిని నా ఉద్దేశములో ధర్మములనుట పొరపాటు. పైగా అవి అభిప్రాయములు మాత్రమే.

వాస్తవానికి ఒక మతముతో నింకొక మతమున కెట్టి విరోధము లేదు. ఇది భావవిభిన్నత మరియు ప్రకారబేధమే ఒకే దానిని నానారీతులుగా ఒకే విధముగా అనుభవము పొందుట.

సాధనను విస్తరించు ధ్యేయముతో ప్రతిమతము వెలసినది. అందుచే సాధన ప్రక్రియలు వివిధములు గావచ్చు. ఎంత విస్తరణ జరిగిన అంత అనుభూతి, జ్ఞానము లభ్యమగును. అందుచే, ధర్మమును పునాది అనుభూతిపై కలదు.

❖❖❖❖❖

మంచిని కోరుకొందువేని జ్ఞాన గర్వమును విడువుము. ప్రతి ఒక్కరిమాట వినుము. ఏది నీ హృదయ వైశాల్యమునకు తోడ్పడునో దానినే



నాచరించుము.

జ్ఞాన అభిమానమునకు మించిన శత్రువు మరొకటి లేదు.

నీవు బోధించదలచినచో బోధకుడనని భావింపకుము. 'నేను బోధకుడ' నను అహంకారము నేర్చుకొననివ్వదు.

అహంకారము నెంతదూరమున నుంచిన నీ యొక్కజ్ఞానము లేక దర్శనమ యొక్కసీమ అంతయే విస్తృతమగును.

అహంభావము అంతరించినంతనే ప్రాణికి సర్వగుణ సంపన్నత - నిర్గుణత్వము - చేకూరును.

❖❖❖❖❖



అహంకార పూరితుడవై సద్గురువు కడకు గాని ప్రేమమయుడగు సాదు గురువు కడకుగాని పరీక్షింప నెంచి వెళ్ళినచో నిన్నే వారిలో చూడగలవు; మోసబోయెదవు. అహంకారముచే సంకుచితమైన నీ చూపు వారి దివ్యత్వమును చూడ శక్తిమాలినదగును.

సద్గురువును పరీక్షించదలచి, వారిదగ్గరకు, సంకీర్ణ సంస్కార విహీనుడనై, ప్రేమనిండిన హృదయముతో, దీనుడవై, పూర్ణనిరహంకారుడవై వెళ్ళినచో, ఆయన దయతో యెవరైనా సంతుష్టులవుతారు.

అహంకారమను గీటురాయి సద్గురుని పరీక్షింపలేదు. కాని నమ్రత యను పొట్టేలు కొమ్మునకు సద్గురువు లొంగిపోవును.



వజ్రము యే విధముగానైతె బొగ్గు మొదలగు మలిన వస్తువులలో యుండునో సానబట్టి ఉత్తమ రూపమున, పరిష్కరించిన గాని, దాని జ్యోతి వెలువడదో అట్లే సద్గురువు సంఘములో సామాన్య మానవుని వలె దోచినను ఆయన ప్రేమ ప్రక్షాళనచే ప్రపంచమంతయు ప్రకాశవంతమై భాసిల్లును. ప్రేమించు వ్యక్తియే అట్టి సద్గురుని కనుగొనగలడు. అందుచే ప్రేమమయులతోను, భక్తులతోను సహవాసము చేయుము. సత్సంగము పొందుము. అట్లయిన సద్గురు తనకు తానే ప్రకటితమగును.

అహంకారవే అహంకారిని పరీక్షించగలడు. కాని కరిగిన అహంకలవానిని, వాడు ఎటుల తెలిసికొనగలడు? వానికి కింభూత

కిమాకారం అద్భుతముగానుండును. మూర్ఖుని ముందర పండితునివలె.

❖❖❖❖❖

సత్యదర్శినాశ్రయముపొంది పొంది స్వతంత్రముగా నాలోచించి విధేయతతో నీ సొంత అభిప్రాయములను వ్యక్తపరచుము. పుస్తకముల జదివి పుస్తకముగా మారకుము. వాటి సారమును నరముల దింకించుకొనుము. పొట్టు నొలిచి గింజను దీయుము. ❖(Pull the husk to draw the seed).

పైపై చూపులతో దేనిని విడువకుము ఏ వస్తువు యొక్క ఆద్యంతములు చూడనిదే దాని సంబంధమైన జ్ఞానముగలుగదు. మరియు

❖ పొల్లును వేరుచేసిన గింజవచ్చును.



తెలియకుండగానే, నీవు దాని విషయములో యే అభిప్రాయము ప్రకటించగలరు.

నీవేమి చేయదలచినను దానిలో గల సత్యమును తెలిసికొన ప్రయత్నింపుము. సత్యమును తెలిసికొనుట యనగా ఆద్యంతములు. ఉనికి తెలిసికొనుట యనగా ఆద్యంతములు. ఉనికి తెలిసికొనుట – అదే జ్ఞానము.

నీకు తెలియని విషయములపై నీవెవరికి ఉపదేశముల నీయకుము.

❖❖❖❖❖

నీ దోషము నీకు తెలిసిన పిమ్మట కూడ నీవు దానిని విడువ లేనపుడు, దానిని సమర్ధించుకొని ఇతరులను మాత్రము నాశనము



చేయకు.

నీవు ఒకవేళ సత్యవాదిగా అయినచో నిన్ను చూచి వేళకు వేలు, సత్యవాదులగుదురు. ఒకవేళ నీవు అసత్యముగా నుండిన, నీదుర్దశలో సానుభూతి చూపువారు ఒక్కరును ఉండరు. కారణము – నీవు చెడి నీ పరిసరమును కూడ చెడగొట్టితివి. నీ చుట్టును కేవలము చెడు తప్ప మరియొకటి కానరాదు.

నీవు నీ యొక్క నీ కుటుంబము యొక్క యొక్క నీ దేశము యొక్క వర్తమాన భవిష్యత్తులకు బాధ్యుడవని నిశ్చయముగా తెలిసికొనుము.

పేరు ప్రఖ్యాతుల నాశించి ఏ పని చేయతగదు. కాని ఏ పనియైనను నిస్వార్ధ భావముతో చేసిన ఆ పనికి తగిన పేరుప్రఖ్యాతులు



నీ సేవ చేయును.

తనకై చేసికొనిన ప్రతి పని సకామము అని చెప్పబడును. పరులకై చేసినది నిష్కామమన బడును. కేవలము ఎవరి కొరకుగాని కోరకుండుట నిష్కామమనుట సత్యముకాదు.

ఇవ్వుము – దేనిని నీకై కోరుకొనకుము. అట్లయిన అందరు నీవారగుట చూతువు.

❖❖❖❖❖

ఒకడు నీ కెలా యీయవలెనని నీవు యితరుల నుండి, ఏ విధముగా పొందగోరెదవో, యితరులకు గూడ అదే విధముగా యిచ్చుటకు ప్రయత్నింపుము. ఈ మాత్రము తెలిసికొని నడచుకొనిన చాలు. అప్రయత్నముగా

నిన్నందరూ ప్రేమతో నాదరించెదరు.

స్వయముగా చక్కగాయుండి ప్రతి ఒక్కనిని సంతోషపెట్టుటకు సాధువూర్గముల నవలంబింపుము. అట్లయిన పలువురు నిన్ను సంతోషపెట్టుటకు ప్రయత్నించుట నీవే చూతువు. జాగ్రత్త! నిజత్వము వీడి యెవరినైనను సంతోష పెట్టుటకు ప్రయంత్నింపకు. అట్లైన నీదుర్గతికి అంతముండదు.

❖❖❖❖❖

పని చేసుకుపొమ్ము; అట్లు బద్ధుడవు గాకుము. ఒకవేళ పరిస్థితుల పరివర్తన వలన నీ హృదయములో పరివర్తన వచ్చుచున్నచో అది నీకు వాంచనీయముకాదు. అప్పుడు నీవు ఆబద్ధుడవు అయినట్లు తెలిసి కొందువు.



ఎట్టి సంస్కారములచే అబద్ధుడవు గాకుము. కేవలము పరమ పురుషుని సంస్కారము కలిగియుండుము మిగిలినవన్నియు బంధములే.

మీ దర్శనముయొక్క నీ జ్ఞానముయొక్క సీమయెంతవరకో, అదృష్టము సరిగా దాని ఆవలనున్నది. నీవు దానిని చూడ లేవు తెలిసికొనలేవు. అందుకే అది అదృష్టము.

"నేను" అనెడి అహంకార భూతమును బయటికి పారద్రోలుము. పరమపిత ఇచ్చుననుసరించి నడచుకొనుము. అదృష్టము యేమియు చేయలేదు. పరపిత ఇచ్ఛయే అదృష్టము.

సర్వావస్థలందును అతని మంగళకరమైన ఇష్టవిలాసమునే అర్థము చేసికొనుటకు



ప్రయత్నము చేయుము. చూతువుకదా నీకు పిరికితనమంటదు. పైగా నీ హృదయము శక్తిని పుంజుకొనును. దుఃఖములో కూడ నీకు ఆనందమే కానవచ్చును.

అదృష్టమును దలచుకొని కృంగిపోకుము. పనిచేసికొని సాగిపొమ్ము. సోమరిగా నుండకుము. నీవెట్లు పని చేసుకుపోదువో అట్లే నీ అదృష్టము నీకు దృష్టమగును. సత్కార్యము నాచరించువాని కెన్నడూ అశుభము జరుగదు. ఒకనాడు ముందు వెనుకలలో అతనికి తగిన ఫలితము లభించే తీరును.

పరమపితనుచూస్తు పని చేసుకుపొమ్ము. అతని ఇష్టమే అదృష్టము. అతనిని విడిచి ఒక అదృష్టము పదృష్టమని తలచికొని మూర్ఖునివలె



కూర్చొని యుండకుము. యెందరో అదృష్టము లేదని అనుకొని, చుక్కానిని వదిలి, కూర్చొనియుందురు, అదియును గాక నిబ్బరము లేని వారైయుందురు. అదృష్టమింకేదో యని అవివేకముతో కూర్చొనకుము. చాలామంది తమ కదృష్టము లేదని భావించి చుక్కానిని విడిచి తుదకు తమ నిండు జీవితము నట్లే దుర్దశలో గడిపెదరు.

నీలో గల "నీవు" పోయినపుడే అనగా నీ యహంకారము పోయినపుడే అదృష్టము అంతమగును; అప్పుడు దర్శనముండదు. కనుక అదృష్టమును ఉండదు.

❖❖❖❖❖

ముందుకు సాగిపొమ్ము! కాని ఎంతవరకు

వచ్చితినో యని కొలవ ప్రయత్నము చేయకుము. అట్లయిన మరల వెనుకబడెదవు.

అనుభవించుము; కాని తన్మయత్వము నొందకుము. అట్లయిన ముందుకు పోలేవు. తన్మయత్వము చెందవలసినది కేవలము ఈశ్వరుని ప్రేమలోనే.

చేతనైనంతవరకు సేవ జేయుము. కాని సేవింపబడవలెనను కోరిక నీలో మొలవకుండ జాగ్రత్తపడుము.

అభ్యర్థించుము కాని ఆజ్ఞాపించుటకు ప్రయత్నింపకు. ఎన్నడూ నిందించకుము కాని అసత్యమునకు ఆశ్రయమివ్వకుము.

ధీరుత్వం గలిగి యుండుము. అట్లని సోమరివి దీర్ఘసూత్రివి కాకుము.



చురుకుగా నుండుము కాని అధీరుడవై విరక్తితో ప్రతి పనిని పాడుచేయకు.

వీరుడవుకమ్ము గాని పులి, ఎలుగుబంటు వలె క్రూరముగ నుండకుము.

దృఢనిశ్చయము గలిగియుండుము. అట్లని మొండివికాకుము.

నీకు నీవే సహించుకొనుము; భరించలేని వారికి చేయూతనిమ్ము. ద్వేషించక ప్రోత్సహించుము; సానుభూతిని చూపుము.

నిన్ను నీవు పొగడుకొనుటకు పిసినారివి కమ్ము. పరుల విషయములో దాతవు కమ్ము.

❖❖❖❖❖

నీ కెవనిపై కోపమున్నదో మొదట వానిని



కౌగిలించుకొమ్ము. నీ యింట భోజనమునకు ఆహ్వానింపుము. కానుక లంపుము; మనసార నీవు వానితో మాట్లాడు నంతవరకు వాని మంచిని కోరి పశ్చాత్తాపముతో పరమపితను ప్రార్థింపుము. కారణమేమన ద్వేషము వలన నీవు క్రమముగా సంకుచిత మయ్యెదవు. ఆ సంకోచమే పాపము.

నీ కెవడైనా అన్యాయము చేసిన దానికి ప్రతికారము తప్పదనునపుడు, అతడు పశ్చాత్తాపము చెందు విధముగ వానితో మంచిగ ప్రవర్తింపుము. దీనికి మించిన ప్రతీకారము వేరొకటిలేదు. అనుతాపమే తుషానలము ఇది ఉభయులకు శ్రేయోదాయకమును, ఆనందదాయకము కూడ.



బంధుత్వము త్రుంచివేయకుము. అట్లు నీ దుర్దశలో నీకెట్టి సానుభూతి గాని సాంత్వనము (ఓదార్పు) గాని లభించదు.

నీ బంధువు, చెడ్డవాడైనను వానిని విడువకుము. ప్రయోజనమున్నను సహవాసమును వీడుము. కాని మనస్సులో ప్రేమగల్గియుండి వానిని ఆపదలో గాని దుర్దశలో గాని ఆదుకొనుము. మనోవాక్కాయ కర్మలతో అట్టి బంధువుకు సహాయపడుము. అతడు పశ్చాత్తాపము చెందినట్లయిన వానిని కౌగిలించుకొనుము.

తప్పు త్రోవబట్టిన బంధువుని సరియైన మార్గమున బెట్టుటకు ప్రయత్నించక పోయినను, విడిచిపెట్టినను వాని శిక్ష నీకునూ తప్పదు. నీ

బంధువుపై దుష్ప్రచారము చేయకుము. అతని నుద్దేశించి యితరుల యెదుట చెడుగా చెప్పకుము; అట్లని కాని అతని యెదుట అతని తప్పులను సమర్థించకుము.

బంధువు పట్ల తలబిరుసుగా నుండక, వానిని ప్రేమతో కూడిన హుందాతనముతో శాసించుము.

బంధువు నుండి ప్రతిఫలము నాశింపకుము. కాని నీ కేది లభించిన దానిని ప్రేమతో స్వీకరింపుము.

ఈయుము; కాని (ప్రతిఫలము) ఆశింపకుము. నీవు పొందిన ప్రతిదానికి తగినట్లు బదులు తీర్చుటకు ప్రయత్నింపుము.



❖❖❖❖❖

నీవు నీ శరీరమున మనమున, బాధ ననుభవించి నన్నాళ్ళు ఒక్క చిన్న చీమయొక్క బాధనైనా తొలగింప ప్రయత్నింపుము. అట్లు చేయలేనిచో నీ కంటె నికృష్టజీవి ఇంకొకటి యుండునా?

నీ చెంపపై లెంపకాయ పడిన “ఎవరు ఎవరిని కొట్టుచున్నారు?” అని పలుకగలిగిన, దానిని ఇతరుల విషయములో కూడ పలుకుము. మంచిదే, నీ సొంత విషయములో నిట్లు భావించలేనపుడు నీ వొరుల విషయమై ఇట్లు పలుకవద్దు సుమా! జాగ్రత్త.

నీకు కష్టము వచ్చిన సంసారిగను, పరులకు కష్టము వచ్చిన బ్రహ్మజ్ఞానివికాకుము.



ఇంకను నీకు కష్టము కలిగినపుడు బ్రహ్మజ్ఞానివి కాకుము. పరులకు కష్టము కలిగిన సంసారిగ సానుభూతిని కలిగియుండుము. ఇట్టిది నటనయైనను మేలైనదే యగును.

నిజమైన మనిషివే అయినచో నీ ఆపదలందు దుఃఖమునకు బదులు నవ్వుము. పరుల దుఃఖమున పొరలి ఏడ్చుము.

నీకు చావనిన యిష్టము లేనపుడు ఇతరులను “చావు” మని పలుకకుము.

❖❖❖❖❖

నవ్వుము! కాని ఎగతాళిగా కాదు. ఏడ్చుము; ఆసక్తితో కాక ప్రేమచే భక్తిచే ఏడ్చుము.

మాట్లాడుము; కాని ఆత్మస్తుతి కోరి కాదు;



పేరు ప్రఖ్యాతుల కంతకంటే కాదు.

నీ నడవడిలో నే యంశమైన ఒకనికి మేలు గూర్చునదైనచో దానిని వానికి గుప్తముగా నుంచకుము.

నీ మంచి నీ పనులలో వ్యక్తమగుగాక! అది మాటలలో బయటపడకుండ జాగ్రత్త పడుము. సత్యమునందు ఆసక్తిని సంలగ్న పరచుము నీకు తెలియకుండగనే నీవు మంచివాని వగుదువు. నీకు నచ్చిన మార్గమున సచ్చింతలో నిమగ్నుడవు కమ్ము. నీ యభిరుచి ననుసరించియే నీ అనుభూతులును వికసించును.

దురాలోచనలు కళ్ళలో, మాటలలో, వ్యవహారములలో నడవడిలో నెట్లు బయటపడునో

అట్లే సదాలోచనలు కూడ వ్యక్తపడును.

❖❖❖❖❖

స్పష్టవాదివి కమ్ము. కాని మధురభాషి కూడ కావలెను.

మాట్లాడుటకు ముందు విచక్షణ కలిగియుండుము. కాని మాట్లాడిన పిమ్మట విముఖుడవు కాకుము.

ఒకవేళ తప్పే పలికి యుంటివేని తప్పు పని చేయకుండ జాగ్రత్త పడుము.

సత్యమును పలుకుము! కాని సర్వనాశమును కొనితేవద్దు.

సత్యము పలుకుట మంచిదే. కాని దాని గూర్చి ఆలోచించుట, అనుభవించుట ఇంకను


మంచిది.

సత్యమైన మాటలు అసత్యమైన మాటలకంటె నిశ్చయముగా మంచివి. కాని అట్టి మాటలను కార్యాచరణమున, అనుభవమున నుంచనిచో ఏమి లాభము? ఫిడేలు, వీణ మొదలగు వాద్యములు కళాకారుని కౌశలము వలన చక్కగా పలుకును. కాని వాటి శ్రావ్యమైన ధ్వనిని అవి అనుభవించలేవు గదా!

యెవరైతే అనుభూతిని గూర్చి అతిగా మాట్లాడునో కాని, ఆ లక్షణములు అతనిలో కన్పించనప్పుడు అవియన్నియు కాల్పనికములు లేదా డాంబికములు మాత్రమే!

నీవు యెంతమునిగినా అంత గుర్తింపుకి దొరకకుండా పోయెదవు.


ఏ విధముగనైతే దానిమ్మ పండిన వెంటనే ఎట్లు పగులునో అట్లే నీలో సద్భావము పండిన వెంటనే దానంతటదే బహిర్గతమగును – అందుచే నీవు దాని గూర్చి నీ నోటితో చెప్పి ప్రదర్శన చేయనక్కరలేదు.

❖❖❖❖❖

యేఁ ఆలోచన వివేకము యొక్క అనుచరియో, దానినే అనుసరించుము. మంగళమునకు అధికారివయ్యెదవు.

విస్తారమందు అస్తిత్వముగోల్పోము. కాని ఆరిపోకుము. విస్తారమే జీవనము. విస్తారమే ప్రేమ. దేనివలన మనస్సులో సంస్కారము కాఠిన్యము మొదలగునవి కలుగునో దాని ఫలస్వరూపమున మనస్సు సంకీర్ణమగునో


అదియే కుకర్మ.

ఏ పనిని గూర్చి పరుల యెదుట నీవు పలికినపుడు నీ ముఖము వాడిపోవునో యట్టి పని చేయ బూనకుము. సామాన్యముగ ఎచ్చట ద్వేషము, లజ్జా, భయములను మభ్యపరచుట యుండునో అచ్చటనే దౌర్బల్యముండును. పాపము కూడ అచ్చటనే యుండును.

నీ హృదయమున ప్రేమను పుట్టించు సాధన చేయుము; తాత్కాలికముగా లాభదాయకమైనను నీలో క్రౌర్యమును, నిర్దాక్షిణ్యమును హింసను పుట్టించు కార్యము చెంతకు బోకుము.

సూర్యచంద్రుల గతులనే తప్పించు సిద్ధులను నీవు పొందినను, భూమిని

చిన్నాభిన్నము చేయగల శక్తి లేదా సర్వమానవులను సంపన్నుల గావించు మహత్తు నీవు గలిగియున్నను నీలో ప్రేమ లేనిచో నీవేమియు సాధించనట్లే.

❖❖❖❖❖

ఒకటి కావలయునని వెదలి పదిని కోరకుము. ఒకటికి పది కోరకుము. ఏకమునందే చరముస్థాయి వరకు వెళ్లుము సకలము లభించును.

ఉద్దేశ్యముచే అనుప్రాణితడవుకమ్ము జీవితమును ఏ విధముగా బలియొనర్చెదవో, అదే విధము నిశ్చయముగా జీవన లాభము పొందెదవు. ప్రేమకై జీవితము దానము చేయువానికి ప్రేమయ జీవితమే లభించును. కమ్ము; ప్రశాంత



చిత్తముతో నన్నిటిని సహింపుము.

అప్పుడే నీ ఉద్దేశ్యము సఫలమగను.

❖❖❖❖❖

హృదయము నిమ్ము; ఎన్నడూ వెనుకంజ వేయనవసరమురాదు, నమ్ముము నీ కెన్నడూ భయము కలుగదు. విశ్వసింపుము; అంతరంగము పై యజమానివి కాగలవు.

సాహసమునిమ్ము కాని శంకలు మేల్కొలుపుటకు ప్రయత్నింపకుము. ధైర్యము వహింపుము ఆపదలు తొలిగిపోవును.

అహంకారము కలిగియుండకుము; ప్రపంచమున హీనుడవై ఉండవలసినపని లేదు.

నీ పై దోషారోపణ కాక మునుపే నీ తప్పు



నొప్పుకొనుము; ముక్తకళంకుడవై య్యెదవు. లోకమున స్నేహపాత్రుడవయ్యెదవు.

నిగ్రహించుకొనుము; కాని భీతిల్లకుము.

సరళముగ నుండుము; కాని మూర్ఖుడవు గాకుము.

విధేయుడవు కమ్ము, అట్లని దుర్బల హృదయడవు కాకుము. నిష్ఠ కలిగియుండుము. కాని మొండివాడవుకాకుము.

సాధువు వేశము వేయకుము, కాని సాధువుగా మారుటకు ప్రయత్నింపుము.

మహాపురుషునితో పోల్చుకొనకుము. కాని మహాపురుషుని అనుసరించుటకు ప్రయత్నింపుము.



ఒక మహాత్మునితో నీ వెన్నడూ సరిపోల్చుకొనకు. అట్టి మహాత్ముని అనుసరింప సర్వదా ప్రయత్నింపుము. నీలో ప్రేమ గలదేని పరులను 'నావారని' పిలువుము; స్వార్థ బుద్ధితో వద్దు.

ప్రేమను గూర్చి పలికేముందు ప్రేమింపుము.

❖❖❖❖❖

అంధుడగుట దౌర్భాగ్యము, దానికి తోడు కర్ర లేకపోవుట ఇంకను దౌర్భాగ్యము కారణమేమన కర్రయే కళ్లయొక్క పని నెంతో చేయును గదా!

బడికి వెళ్ళినంత మాత్రమున విద్యార్థి కాదు. మంత్రోపదేశము పొందినంత మాత్రమున

శిష్యుడును కాలేదు. గురువు లేక శిక్షకుని ఆజ్ఞను శిరసావహించుటకు హృదయనెప్పుడూను సిద్ధముగా నుంచవలెను. అంతరంగమన స్థిరవిశ్వాసము ఉండవలెను. అతడేమి ఆదేశించిన దానిని వెంటనే ఆచరించవలెను. ఎటువంటి భాధ, మిష (కుంటిసాకు) చెప్పకుండ, పరమానందముతో "ఆచరించవలెను.

ఏశిష్యుడు లేదా విద్యార్థి ప్రాణప్రదముగా ముదముతో గురునానతి శిరసావహించునో ఎన్నటికిని విఫలుడు కాలేడు.

గురు నాదేశము కార్యరూపమునకు దెచ్చుట శిష్యుని కర్తవ్యము. గురుని ఆదర్శముగా గొని నడచుకొనుట శిష్యుని కర్తవ్యము.

గురు నాదేశము వలన ఆనందాతి రేకము



ప్రఫుల్లమై ఎప్పుడు శిష్యుని ముఖము గోచరించునో అప్పుడే వాని హృదయమున శక్తి ప్రవేశించినదని గుర్తుంచుకొనుము.

❖❖❖❖❖

జాగ్రత్త! గురుసేవ చేయుటకు సేవకుల నియమింపకుము. నీ వింకొకరిని ఆజ్ఞాపించి గురు సేవా శుశ్రూషలు చేయించకు. గురుప్రసాదమునకు – వంచితుడవుకాకుము.

తన చేజేతుల బిడ్డలను సంరక్షించు తల్లికి బిడ్డలనిన ఏమరుపాటుండదు. అందుచే ఆమె ప్రేమ అనంతమయినది.

స్వహస్తములతో గురుసేవ చేయువాని అహంకారము పలుచబడును. అభిమానము దూరమగును. ప్రేమ పెరుగును.



గురువే భగవంతుని సాకారమూర్తి అతడే ❖Absolute.

గురువు 'నా సొంతమని' భావింపవలయును. తల్లి, తండ్రి, తనయుని మొదలగు ఇంటివారిని ఆలోచన చేసినపుడు వారి (గురు) ముఖారవిందము గూడ జ్ఞాపకము రావలెను.

ఆతని మందలింపుకి భయపడుటకంటె ఆతని ప్రేమకు భయపడుట మంచిది. నేనొకవేళ అన్యాయము చేసితినా, ఆయన హృదయము గాయపడును'ను భావన కలిగియుండుము.

సర్వదా అతనిని అనుసరింప

❖ అఖండుడు.



ప్రయత్నింపుము. వారి ఏది చెప్పన దానిని యత్నపూర్వముగా పాటించి అభ్యాసమునందు నుందునటల నిత్యము ప్రయత్నంపుము. అదియే సాధన.

❖❖❖❖❖

నీవు గురుని యందుగాని సత్యమునందుగాని లగ్నమనస్కుడవై ఆత్మోన్నతికి యత్నవానునివికమ్ము. ఇతరులు నీ గూర్చి ఏమి పలుకుచున్నారని జిజ్ఞానను, ఆనక్తిని పెంచుకొనకుము. దానియం దాకృష్టుడవైనచో ఆత్మోన్నతిని సాధించలేవు.

స్వార్ధబుద్ధి ఎక్కువగా ఆదర్శమునే సందేహించును, దోషారోపణ చేయును. అవిశ్వాసము కలిగించును; స్వార్ధబుద్ధికి

లొంగిపోయి ఆదర్శమున దోషము లెన్నకుము. అనుమానము నుంచకుము. అవిశ్వాసమునకు తావీయకుము. లేనిచో ఆత్మోన్నతి కలుగదు.

స్వార్థముక్తులై ఆదర్శమునందు దోషము చూచితివేని అతనిని అనుసరింపకుము అనుసరించిన ఆత్మోన్నతి కలుగదు.

మూఢ అహంకారము, స్వార్థచింతన, అ ప్రేమ, ఆదర్శమునందు దోశములు, సందేహము, అవిశ్వాసము, స్వార్థబుద్ధి అనుసరణకారి దోషములు.

ప్రేమ ధనుని అధికారిని నిస్సంకోచముగ ననుసరింపుము. నీకు నిశ్చయముగ శుభము కలుగును.



ఎవడు తన శక్తి, కౌశలము, చాతుర్యముల వినియోగించి ఏవిదముగానైనను సర్వ భూతముల శ్రేయస్సుకై ప్రయత్నించునో అట్టి సన్మార్గినే అనుసరింపుము;

ఎవడు ఏ ఒక్కనికి ఏ విధమునను దుః ఖము కలిగింపడో, పైగా చెదుని దరిచేరనీయడో యట్టివాని ననుసరింపుము; మంగళమునకు అధికారివికాగలవు.

❖❖❖❖❖

నీవు ఎన్నుకొన్న మార్గదర్శి కడ నీ మనస్సులోని ఏ విషయమును దాచకుము. "దాపరికము" అనగా అతనిని విశ్వసించనట్లే అవిశ్వాసము నందే అదః పతనము "మార్గదర్శి అంతఃర్యామి – అని నీవు నిజముగ నమ్మినచో



చెడు కార్యమును చేయలేవు; మరియు ఒకవేళ చెడు చేసి యుంటివేని తప్పక దానిని ఒప్పుకొనెదవు. దాచుటకు బుద్ధి పుట్టినచో నీలో హృదయ దౌర్భల్యము వచ్చినదని తెలియుము; అవిశ్వాసము నిన్ను ఆక్రమించుకొన్నట్లే. అందుచే జాగ్రత్తనుండుము; లేనిచో చాలదూరము వెళ్ళెదవు.

నీవు దాచినచో, నీ సత్ మార్గదర్శియును నీకు తెలియకుండ దాగియుండును.

నీ హృదయభావనను దాపరిక ముంచక వ్యక్తపరచితివేని అతడును స్పష్టముగా మార్గమును చూపును. మనసిచ్చి మాట్లాడును. ఇది నిశ్చయము!

"అంతర్యామికి సర్వము విదితమే కదా"



అని చాతుర్యముతో మార్గదర్శికడ నీ హృదయమును దాచిన నీకు పతనము తప్పదు. పాలగుదువు.

మనసు విప్పి ఒకరితో నొకరు. మాట్లాడుకొనుట ప్రేమకు చిహ్నము. నీవు మనస్సుని విప్పనిచో నీలో సొంత లాభమునకై కోరికలు గూడు కట్టుకొని యున్నట్టే యని రూఢి యగును. నీవాతని (మార్గదర్శిని) కేవలము మాటలతోనే ప్రేమించినట్లు తేటతెల్లమగును.

కామములో దాపరికముండవచ్చును. కాని ప్రేమలో ఎట్టి దాపరికమునకు తావు లేదు.

నిజమైన మార్గదర్శికి అహంకారము పలుచబడియుండును. అతడు తనంత తానే నీపై తన శక్తిని లేదా ప్రభావమును

ప్రయోగించదు. నీ భావముల ననుసరించి నీ వెంట నుండును. ఇదియే నిజమైన మార్గదర్శి యొక్క లక్షణము.

నీకు నిజముగా సరియైన మార్గదర్శి లభించినచో నీవేమి చేసినను భయముండదు. నీకు నాశముండదు. కేవలము బాధల నెదుర్కొనుటకు సంసిద్ధుడవు కమ్ము.

❖❖❖❖❖

ధీనుడనగా మలినముగాయుండుట కాదు.

వ్యాకులతనిన విజ్ఞాపనయని కాదు; చెప్పాలంటే అది హృదయము యొక్క అనివార్యమగు ఒక గొప్ప ఆకాంక్ష.

స్వార్థపరత్వమనగా ధానత మీదు మిక్కిలి



స్వాధీనతకు అంతరాయమునే.

నీవెంత హెచ్చుమందికి సేవచేతువో అంత ఎక్కువగా వారి సర్వమునకు యజమానివై యొప్పెదవు.

ఆవేశము పొందుటనగా కోపము కాదు. అది వినయ్ర సమన్విత ధృడత్వము.

సాధు అనగా గారడీవాడని కాదు; “త్యాగి; ప్రేమమయుడు” అని యర్థము.

భక్తుడన అవివేకియా? కాదు; అణగారిన ‘అహం’ గల వివేకి.

సహనమనగా పలాయనము కాదు; ప్రేమతో కూడిన ఆలింగనము.

❖❖❖❖❖



క్షమింపుము; నిండు హృదయముతో, కాని లోన క్రోధ ముంచుకొని అనమర్ధతచే క్షమింపకుము.

నీకు నీవే న్యాయా న్యాయముల తీర్పిచ్చుటగాని (విచారించు భారమును) శిక్షనొసగుటగాని చేయకుము, దండించు భారమును నీచేతులలోనికి తీసికొనకుము మనస్ఫూర్తిగ పరమపితపై వదలివేయుము; అది శ్రేయోదాయకము.

నీవెవనినైనా వాని దుష్కార్యమునకు శిక్షించినచో నిశ్చయముగా పరమపిత ఆ శిక్షను మీ యిరువురి మధ్య తారతమ్యముల ననుసరించి పంచిపెట్టును.

పరమపిత కొరకు, సత్యము కొరక



దుఃఖముననుభవించుము. పరమశాంతి పొందెదవు.

నత్యమున తప్పక జీవించుము. అన్యాయమును సహించుటకు ప్రయత్నింపుము; దానిని ప్రతిఘటింపకుము. పరమ మంగళము పొందెదవు.

❖❖❖❖❖

ఒకవేళ పాపము చేసి యుంటివేని ఆవేదనతో ఆ తప్పు నొప్పుకొనుము; వెంటనే నీ మనస్సుకి సాంత్వన కలుగును.

జాగ్రత్త! సంకిర్ణత లేదా పాపమును గాని దాచిపెట్టకుము; అది క్రమముగా పెరిగి త్వరలో నిన్ను అట్టడుగుచరమస్థాయికి తీసుకువెళ్ళును.

అంతర్యములో ఏది దాదబడినోయది వృద్ధి చెందును.

❖❖❖❖❖

దానము చేయుము; కాని దీనుడవై ప్రతిఫలాపేక్ష లేకుండ చేయుము. నీ అంతః రంగమున కరుణద్వారము తెరువబడి యుండుగాక!

దయ యను లెక్కతో చేసిన దానము అహంకారమును పెంచును.

ఎవరు దీన భావనమున నీ యొక్క దానమును గ్రహించెదరో వారు గురురూపమున నీ హృదయమున దయాభావనమును ఉద్బోధనయు చేయుదురు, అందుకనే వారికి కృతజ్ఞునిగా నుండుము.



నీ వెవనికి దానము చేయదలచుచున్నావో వాని దుఃఖమును పంచుకొని వానిపట్ల సానుభూతిని చూపుము; వానిని ప్రోత్సహింపుము; ఓదార్చుము; ఆపై యథాశక్తి దయతో దానము చేయుము; ప్రేమకు అధికారి వయ్యెదవు దానము సార్థకమగును.

దానము చేసి యెంత ప్రకటితము ఎంత చేయకున్న అంత మంచిది, అహంకారము నుండి రక్షించబడెదవు.

యాచించిన వారి నెవ్వరిని నిరాకరింపకుము. నీకు కలిగినదానిని అనగా ధనమో, కరుణయో, ప్రోత్సాహమో, స్వాంతనమో, మధురవాక్కులో ఇచ్చి పంపుము. నీ హృదయము కోమలమగును. ఇతరుల



మంగళ కామనమే స్వీయ మంగళ ప్రధాత.

❖❖❖❖❖

ఏమియు చేయక చనిపోవుటకంటె పనిచేయుచు చనిపోవుట మంచిది.

మితముగా మాట్లాడి అమితముగా పని చేయువాడు మొదటి తరగతి కర్మి. చెప్పినట్లే చేయువాడు మధ్య తరగతి కర్మి. 'పలుకు బారెడు చేత జానెడు' వాడు మూడవ తరగతి కర్మి. ఎవడు మాటలతో అలసత్వము పనిలోనూ అలసత్వము కలవాడు అధముడు.

పరుగెత్తుము; కాని ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి గాకుము. కాళ్ళు జారకుండ చూచుకొనుము.

ఏదేని యొకపని చేయునపుడు నీకు



విరక్తిగాని, కోపముగాని వచ్చిన యెడల నిశ్చయముగా ఆ పని వ్యర్థమైనదని తెలిసికొనుము.

ఒక కార్యము నిర్వహించుచున్నప్పుడు వచ్చు నష్టముల నెదుర్కొన సంసిద్ధునిగా నుండుము. అసంతృప్తిని గాని అసహనమును గాని ప్రదర్శింపకుము. విజయము నీ దాసి యగును.

ప్రయత్నింపుము; నిరుత్సాహపడకుము; (దుఃఖ పడకుము) విచారగ్రస్తుడవు కాకుము; విజయము తప్పక కలుగును.

కార్యకుశలత చిహ్నము దుఃఖాలాపము కాదు. ఉత్తేజిత మస్తిష్కము మరియు వృథాడంబర చింతన యీ రెండును అసిద్ధి లక్షణములు.

విపత్తును మోసగించి మరియు ఓడించి సఫలత లక్ష్మిని పొందును. విఫలత నిన్ను సఫలత నుండి వంచించకుందుగాక.

సుఖదుఃఖములు నీ గమనము నడ్డగించనిచో నిస్సంశయముగ నీవు గమ్యమును చేరెదవు సందేహము లేదు.

❖❖❖❖❖

సంపన్నుడవు కమ్ము. నష్టము లేదు. కాని దీనుడవై దాతవుకమ్ము.

అహంకారియైన అతడు దుర్దశతో అవనతుడగును దీనతాహీనుడు, అహంకారముగల. ధనికుడు అవిశ్వాసిఅగును. అట్టివాని హృదయమున స్వర్గద్వారములు తెఱువబడవు.



ధనమదము గలవాడు మలినతలకు దాసుడవుతాడు. అందుచే జ్ఞానము ఉపేక్షించును.

❖❖❖❖❖

క్షమింపుము; కానీ నాశనము చేయకుము.

ప్రేమింపుము; కాని ఆసక్తుడవుకాకుము.

గాఢముగా ప్రేమింపుము; కాని అతిగా కలసిపోకుము.

వాగుట నిండుతనమునకు నిదర్శనము కాదు.

నీకు స్వయం సంతృప్తి కలదేని, లేక నిర్భావునివైనచే పరులకై పాటుపడుము.

ఏ పరిమాణముతో దుఃఖమునకు గల



కారణములయందు మనసు సంలగ్నమై అభిభూతుడగునో అపరిమానముతోనే హృదయంలో భయము కలుగును మరియు దుర్బల మగును.

ఒకవేళ రక్షింపబడ దలచితివేని భయములేక దుర్బలత్వము కలిగించు ఏ వస్తువును నీవద్ద ఉంచకుము. సచ్చింత, సత్కర్మల యందు మునిగియుండుము.

అసత్యమునం దాసక్తి వలన భయము, శోకము, దుఃఖము కలుగును.

ఆసత్తును విడువుము. సత్‌నందు సుస్థిరుడవుకమ్ము. రక్షణ పొందెదవు.

సత్‌చింత యందు నిమజ్జితుడవుకమ్ము –



సత్కర్మలు నీకు సహకారులగును. నీ చతుర్థిశలు సత్యమయమై సదా నిన్ను తప్పక కాపాడును.

❖❖❖❖❖

ధర్మమును దెలిసికొనుట అనగా ఏ విషయము యొక్క అయిన మూలకారణమును తెలిసికొనుట యని యర్థము. ఆ తెలిసికొనుటయే జ్ఞానము.

ఈ మూలము నందుగల అనురక్తియే భక్తి; భక్తి యొక్క తారతమ్యముల ననుసరించి జ్ఞానము యొక్క తారతమ్యము లుండును. ఎంత అనురక్తితో ఎంత తెలిసికోబడునో భక్తి మరియు జ్ఞానములును అంతయే అలవడును.

ఒక విషయమునందు నీకెంత ఆసక్తి

యుండునో ఆ విషయమై నీ జ్ఞానమును అంతియే యుండును.

అ భావమును పాఅద్రోలుటయే జీవిత లక్ష్యము. అది కేవలము కారణము తెలిసిననేగాని వీలుపడును.

అభావముతో అలసిన మనసే ధర్మము లేదా బ్రహ్మ జిజ్ఞాస చేయును అట్లుకానిచో అది చేయదు.

దేనివలన అభావము తొలగునో ఆ ప్రకారముగా చేయుము. ఆ విదమైన చింతనతోనే అంతమున బ్రహ్మజి జ్ఞాస కలుగును.

దేనియందు విషయముయొక్క అసిత్వము కలదో అదియే ధర్మము. ఎప్పటివరకైతే దానిని



తెలిసి కొననంతవరకు ఆ విషయము యొక్క సరియైన జ్ఞానము కలుగదు.

*****

ఏ భావము విరుద్ధ భావముచే ఖండింపబడదో లేదా అభిభూతము కాదో అదే విశ్వాసము.

విశ్వాసము లేనిదే దర్శనమెట్లు కలుగును?

కర్మ విశ్వాసము ననుసరించును.

విశ్వాసమెట్లున్న కర్మయు అట్లే యుండును.

ప్రగాఢ విశ్వాసము ఏ పనినైనా చేయుగలదు; విశ్వసించుము జాగ్రత్త! అహంకారము అసహనము, అధైర్యము,



దానియందు రాకూడదు ఏది నీవు కొరిన అదియే జరిగితీరును.

విశ్వాసమే విస్తారము (వ్యాకోచము)ను చైతన్యమును తేగలదు. అవిశ్వాసము వలన జడత్వమును, చైతన్యరాహిత్యమును, సంకీర్ణత కలుగును.

యుక్తి తర్కములకు ఆవలయుండునదియే విశ్వాసము, విశ్వాసమే కలదేని ఎన్నియుక్తి తర్కములు నిన్నే సమర్ధించును.

నీవెట్లు విశ్వసింతువో అట్లే యుక్తి తర్కములు, నిన్ను సమర్ధించును.

*****

విశ్వాసము యొక్క ప్రతిష్ఠభావమునందే



కలదు. తర్కము యుక్తి విశ్వాసమును కలిగించనేరవు. భావమెంత పలుచనైతే విశ్వాసమంత పలుచబడును. నిష్ఠ కూడ అంతే తక్కువగును.

విశ్వాసము బుద్ధిపరిధికి ఆవల యుండును. విశ్వాసము ననుసరించే బుద్ధి యుండును. బుద్ధియందు అవును, కాదు, అనెడి సంశయము గలదు. విశ్వాసమునందు 'అవును–కాదు' అనెడి సంశయము లేదు.

*****

ఎవని విశ్వాసమెంత స్వల్పమో ఆతని బుద్ధి కూడ అంత తక్కువ తీక్షణము. (Undeveloped)*

నీవు పండితుడవే అగుకాక! కాని నీవు అవిశ్వాసివి అయిన నిశ్చయముగా నీవు గ్రామొఫోను రికార్డు లేదా బాషావాయు బసవన్నకు సమానము.

ఎవనికి దృఢ విశ్వాసము లేదో వానికి అనుభూతి యుండదు. అనుభూతిలేని వ్యక్తి పండితు డెట్లగును?

ఎవని అనుభూతి ఎంతయో వాని దర్శనము జ్ఞానము కూడ అంతయే. మరియు జ్ఞానములోనే దృఢ విశ్వాసము కలదు.

ఒకవేళ విశ్వాసము పోయిన అనుభవమునూ పొందలేవు. ఈ విధముగా చూడటము మరియు అనుభవము పొందుట విశ్వాసమును దృఢపరచును.



❖❖❖❖❖

ఎట్టి ఆదర్శమున నీవు విశ్వాసముంచెదవో నీ స్వభావము కూడ అదే విధముగా యుండును. నీ దర్శనమును తద్రూపమై యొప్పును.

విశ్వాసముగల వానిని అనుసరింపుము; ప్రేమింపుము; నీలో కూడ విశ్వాసము కలుగును.

"నాకు విశ్వాసము లేదు" అనెడి భావనచే మనిషి విశ్వాస రహితుడైపోవును.

విశ్వాసము లేని వ్యక్తి ఎవడూ లేదు. ఎవని విశ్వాసము ఎంత గంభీరమో, ఆతని మనస్సు అంత ఉన్నతము; ఆతని జీవితము కూడ అంత గంభీరమగును.

---

❖ పచ్చి



ఎవడు సత్యమును విశ్వసించునో వాడు సత్యవంతుడు అగును. అసత్యమును విశ్వసించువాడు. అసత్యుడగును.

❖❖❖❖❖

విశ్వాసము విరుద్ధ భావములచే ఆక్రాంతమైనప్పుడు సంశయము కలుగును.

విశ్వాసము సందేహముతో అభిభూతమైనపుడు (ఆవరించినపుడు) మనస్సు దానినే సమర్థింప, నిరుత్సాహము (అవసాదము) కలుగును.

ప్రతికూల భావములను త్యజించి తన విశ్వాసము యొక్క అనుకూల భావముల శ్రవణ మననములచే సందేహము దూరమగును.



నిరుత్సాహము నిలువనేరదు.

విశ్వాసము దృఢమైనచో ఏ విరుద్ధ భావములు దానిని కదిలించలేవు.

నిజమైన విశ్వాసుని సందేహము ఏమి చేయును లేదా సోమరితనము ఏమి చేయను.

సందేహమునకు కొకసారి తావిచ్చిన అది ఘూనమువలె (కర్రనుతొలుచు పురుగు) మనస్సుపై ఆక్రమించుకొనును. చివరకు, అవిశ్వాస రూప మలిన క్షీణస్థితిని ప్రాప్తింప చేయును.

సందేహమును నిరాకరణ చేసి విశ్వాసమును స్థాపన చేయుటయే జ్ఞానప్రాప్తి.

నీకు దృఢ విశ్వాసము కలదేని అది తప్ప

ఎట్టి విపరీత భావనగాని, మంత్రముగాని శక్తిగాని నిన్ను ముగ్ధుని చేయలేదు. నీవిది సత్యమని తెలిసికొనుము.

నీ మనస్సు నుండి విశ్వాస మెంత దూరమగునో అంతమేరకు ప్రపంచము నిన్ను సంశయించి నీపై గల విశ్వాసమును గోల్పవును. నిన్నంత మేరకు దురవస్థ ఆక్రమించి పీడించును. ఇది నిశ్చయము.

అవిశ్వాస క్షేత్రము మరియు దుర్దశ లేక దుర్గతి యొక్క రాజ్యము.

విశ్వాస క్షేత్రము మిక్కిలి సారవంతమైనది జాగ్రత్త! అవిశ్వాస రూప కలుపు మొక్కల సందేహరూపక అంకురము మొలచుట చూచినంతనే వాటిని పెరికి వేయవలెను. లేనిచో



భక్తిరూప అమృత వృక్షములు పెరుగవు.

శ్రద్ధ, విశ్వాసములు రెండును సోదరద్వయము; ఒకటి వచ్చిన మరియొకటి కూడ తప్పక వచ్చును.

సందేహమును నిరాకరించుము; విశ్వాసమనెడి సింహాసనముపై భక్తిని అధిష్టింపుము; హృదయమున ధర్మరాజ్యము స్థాపితమగు గాక.

సత్ యందు అవిచ్ఛిన్నముగా సంలగ్నముగా ఉండు ప్రయత్నమే భక్తి అందురు.

భక్తుడే నిజమైన జ్ఞాని. భక్తి రహిత జ్ఞానము కేవలము వాచా జ్ఞానమే.

నీవు 'సోహం' అనుము లేదా 'బ్రహ్మాస్మి'



అనుము కాని భక్తిని అవలంభించుము. అప్పుడే నిన్ను ఆ భావము అవలంబనము చేయును. లేనిచో నీకు ఏ విధముగాను ఏదియును కాదు.

విశ్వాసము యే విధముగాయైనా భక్తి గూడ అదే విధముగా కలుగును జ్ఞానము గూడా దానిని అనుసరించును.

మొదట నిరహంకారివగుటకు ప్రయత్నింపుము తరువాత "సోహం" అనుము లేకున్నచో "సోహం" నిన్ను అధః పతనమునకు తీసికొనిపోవును. ఒక వేళ నీవు సత్‌చింతన యందు సంయుక్తమైన ప్రయత్నము చేసిన నీ యొక్క చింతన, ఆచారము వ్యవహారము మొదలగునవి ఉదారములగుచుండును. సత్యమగుచుండును. ఇవి అన్నియు భక్తుని



లక్షణములు.

సంకుచితత్వము కడకుబోయిన మనస్సు సంకుచితముగును. విస్తృతికడకు బోయినచో విస్తృతలాభము పొందును. అట్లే భక్తుని చెంతకుబోయిన మనస్సు ఉదారమగును. ఔదార్యమెంత సంతరించుకొనిన అంత ప్రశాంతి ప్రాప్తించును.

ఐహిక విషయములందు మనస్సు లగ్నమే ఆసక్తి యందురు. సత్యమందు మనస్సు సంలగ్నమగుటయే భక్తి యందురు.

భక్తి యొక్క క్రమోన్నతియే ప్రేమ, భక్తి యొక్క ఏకాగ్రతయే ప్రేమ. అహంకారమెంత పలుచబడిన భక్తి యంత చిక్కబడును.

భక్తి లేనిదే సాధన యందు సఫలతపొందు ఉపాయమేది ? భక్తియే సిద్ధిని సాధించగలదు.

విశ్వాసమెట్లు గ్రుడ్డిది కాదో భక్తియు నట్లే మూఢము కాదు. భక్తి యందెన్నడు ఏ విధమైన దౌర్భల్యముండదు.

క్లీబత్వము దౌర్భల్యము మిక్కిలి భక్తి వేషము ధరించి మోసపుచ్చుచుండును వాటి నుంచి జాగ్రత్త వహించుము.

❖❖❖❖❖

కొద్దిగా ఏడ్చుటతోనో, లేక నృత్యగీతావాదులతో ఉత్తేజితుడై ఎగిరిగంతులు వేయుటలోనో భక్తి కలదనునది కాదు. సమయానుకూల భావోన్మత్తతమొదలగునవి భక్తుని లక్షణము కాదు. చరిత్రయందు



(నడకయందు) పలుచని అహంకారము యొక్క చిహ్నము, విశ్వాస చిహ్నము, సచ్చింత చిహ్నము, సద్వ్యవహార చిహ్నము మరియు ఉదారత మొదలగు చిహ్నములు ఏ కొద్దిగానైన యుండగలవు. లేనిచో భక్తి రానట్లే.

దుర్బల భావోన్మత్తత అనేక సమయములలో భక్తి వలె కనబడును. అక్కడ నిష్ఠలేదు మరియు భక్తి చరిత్ర గల లక్షణములు లేవు.

విశ్వాసము లేనిచో నిష్ఠ కలుగదు; నిష్ఠ లేనిచో భక్తి నిష్ఠ యుండదు.

అనిశ్చయము, అతిమోదము మొదలగు మనో దౌర్భల్యములు ఒక్కొక్కప్పుడు భక్తిగా పైకి కాననగును. నిలకడవానిలో కానరాదు. చెప్పుకోదగిన భక్తి లక్షణము అందు కానరాదు.



ఎవని హృదయమున భక్తి గలదో వానికి తాను భక్తుడనన్న విషయమే తెలియదు. ఎవని హృదయము దుర్బలమైనదో, అస్థిరమైనదో, భావోద్రేక పూరితమైనదో అట్టి వ్యక్తి సగర్వముగా 'నేనొక గొప్ప భక్తుడనని' గొప్పలు చెప్పును మరియు దౌర్భల్యుడు నిష్ఠాహీనుడు కేవలము భావాసక్తి కలవాడు. గాఢ అహంకారి తను గొప్ప భక్తుడని హృదయయములో భావించును.

కన్నీరు, మోదము, స్వేదము, కంపనము కానవచ్చినంత మాత్రమున భక్తి గలదని అనుకోలేము. వీటితో బాటు స్వయముగా భక్తిగల కొన్ని సహజ లక్షణములు ఉండనే యుండును.

అశ్రువులు, పులకరింపు, చెమర్చుట, వణుకు పుట్టుట మొదలగునవి భావలక్షణములు,



అవి అనేక విధములుగా యుండవచ్చును.

భక్తి యొక్క చరిత్రగత లక్షణములతో బాటు ప్రకటితములైన యెడల అదియే సాత్విక భావ స్థితి.

❖❖❖❖❖

కృత్రిమమైన భక్తి గాఢ అహంకారముతో కలిసియుండును. నిజమైన భక్తి అహంకార రహితమైనది. అనగా అవి పలుచనైన ఆహంకారముతో గూడినది.

కృత్రిమమైన భక్తి గల వ్యక్తి ఉపదేశము పొందలేడు. ఉపదేష్టవలె ఉపదేశము మాత్రమీయగలడు; అందుచే ఎవరైనా అతనికి ఉపదేశించిన వాని ముఖమున చిరాకు, విరక్తి,

ఎదుట నుండకుండ తప్పించుకుపోవలెనను భావము స్పష్టముగా కనబడును.

వాస్తవమైన భక్తి ప్రవృత్తి గల వ్యక్తి సాధారణముగా ఉపదేష్టపదవనిన వెనుదీయును; కాని ఉపదేశము పొందునపుడు వాని ముఖమున ఆనందము చిందులు త్రొక్కును.

అవిశ్వాస మరియు బహు దేవతారాధనము చేయు హృదయమున భక్తి ప్రవేశించదు.

భక్తి కేవలుడగు ఒకరికై అనేకులను పరమాత్మ ప్రీత్యర్థము ప్రేమించును. ఆసక్తి అనేకులకై ఒకనినే ప్రేమించును.

భక్తిలో పరార్థము కొరకు ఆత్మతుష్టి కలుగును.



భక్తి యొక్క అనురక్తి సత్తునందుండును మరియు ఆసక్తి యొక్క నశ, స్వార్థమందున అహం యందును కలదు.

ఆసక్తి కామముయొక్క పత్ని; భక్తి ప్రేమయొక్క చిన్న చెల్లియే.

❖❖❖❖❖

అనుభూతి మూలమున దెలియునదే జ్ఞానము.

అనుభూతి ద్వారా యేది తెలిసికొనబడునో అదియే జ్ఞానము. వేదమనగా తెలిసికొనుట వేదము అఖండము.

ఎవనికెంత తెలియునో అతడంత మేరకు 'వేదవిద్' అని చెప్పబడును.



జ్ఞానము కలవరపాటును కడతేర్చి సహజచక్షువులను మానవునకు ప్రసాదించును.

జ్ఞానము ఒక వస్తువుయొక్క నిజ స్వరూపమును సూచించును. వస్తువు యొక్క ఏ భావమును తెలిసిన తర్వాత తెలసికొనవలసినది లేదో అదే దాని నిజ స్వరూపము.

భక్తి మనస్సును సత్యమునందు సంధానపరచుటకు ప్రయత్నించును. దాని ఫలమే జ్ఞానము.

అజ్ఞానము మానవునిలో వ్యాకులతను సృష్టించును; కాని జ్ఞానము మానవునిలో శాంతిని చేకూర్చును. అజ్ఞానమే శోకమునకు కారణము. జ్ఞానమే ఆనందము.



నీజ్ఞానము యెటులనుండునో, స్వఛ్ఛంద రూపమున నుండుటకు నీక్షమత కూడ అటులనే యుండును.

❖❖❖❖❖

అహంకమెంత గాఢమగునో అజ్ఞానత అంతియే అధికమగును. అహం యెంత పలుచనగునో జ్ఞానమంత ఉజ్వలమగును.

సందేహము అవిశ్వాసము యొక్క దూత మరియు అవిశ్వాసమే అజ్ఞానమునకు ఆశ్రయము.

సందేహము కలిగినంతనే, దాని నిరాకరణకై ప్రయత్నించుము మరియు సత్‌చింతయందు నిమగ్నుడవుకమ్ము, జ్ఞానమునకు అధికారివగుదువు. ఆనందము పొందెదవు.

అసత్‌చింతనచేకు జ్ఞానము లేదా అజ్ఞానము, లేదా మోహము జనించును. దానిని పరిహరించుము, దుఃఖము నుండి రక్షింపబడెదవు – నీవు అసత్‌నందు యెంతగా ఆసక్తువగుదువో అంతయే స్వార్థబుద్ధి సంపన్నుడవగుదువు మరియు అంతయే కుజ్ఞానము లేదా మోహముచే ఆశ్ఛాదింపబడెదవు మరియు రోగము, శోకము, దారిద్ర్యము, మృత్యువు మొదలగు, యంత్రణములు, నీపై అంతయే ఆధిపత్యమునొనర్చును. యిదినిశ్చయము.

✤✤✤✤✤

అహంకారము ఆసక్తిని. ఆసక్తి స్వార్థబుద్ధిని; స్వార్థ బుద్ధి కామమును, కామముచే క్రోధమును జనించుచున్నది మరియు క్రోధము



నుండి హింస కలుగుచున్నది.

అసత్ చింతనచే కుజ్ఞానము లేదా అజ్ఞానము లేదా మోహము జనించును. దానిని పరిహరింపుము, దుఃఖము నుండి రక్షింపబడెదవు. నీవు అసత్‌నందు యెంతగా ఆసక్తుడవగుదువో, అంతియే స్వార్థబుద్ధి సంపన్నుడవగుదువు. మరియు అంతయే కుజ్ఞానము లేదా మోహముచే ఆచ్ఛాదింపబడెదవు. మరియు రోగము, శోకము, దారిద్ర్యము, మృత్యువు, మొదలగు యంత్రణములు, నీపై ఆదిపత్యమొనర్చును. యిది నిశ్చయము.

భక్తి వలన జ్ఞానము, జ్ఞానము వలన సమస్త భూతములందు ఆత్మసాక్షాత్కారము, దానివలన అహింస, అహింసవలన ప్రేమ కలుగును. ఏ



ఒక్క గుణమును నీవు ఎంత సంతరించుకొందువో ఆ మేరకు మిగిలిన వన్నియు నీ స్వాధీనము లగును.

✤✤✤✤✤

అహంకారముచే ఆసక్తి కలుగును. ఆసక్తిచే అజ్ఞానమవతరించును. అజ్ఞానమే దుఃఖము.

సందేహము వలన అవిశ్వాసము కలుగును. ఆవిశ్వాసమే జఢత్వము.

సోమరితనము వలన మౌఢ్యము జనించును. అదియే అజ్ఞానము.

బాధాప్రాప్త కామమే క్రోధము మరియు క్రోధమే హింసకు చుట్టము.



స్వార్థబుద్ధియొక్క ఆత్మతృప్తి అభిప్రాయమే లోభము. ఈ లోభమే ఆసక్తి. నిర్లోభుడే అనాస్తకుడు.

✤✤✤✤✤

సరళ సాధుత్వమునకు మించిన చాతుర్యమింకొకటి లేదు. ఎవరు ఎటుల నుండినను ఈ వలయుములో పడెదరు. సరళసాధుత్వమే చరమకౌశలము. Honesty is the best Policy.✤

వినయముకు సమానమైన సమ్మోహన కారివంటిదింకొకటి లేదు.

ప్రేమకు సమానమైన ఆకర్షణగల దింకొకటి ఏది?

విశ్వాసమునకు సమానమైన మరొక సిద్ధి లేదు.

జ్ఞానమునకు సమానమైది వేరే దృష్టి లేదు.

అంతర్గత దీనతకు సమానమైన అహంకారమును వశపరుచుకొనునది వేరే యేదియును లేదు.

సద్గురు ఆదేశ పాలనకు సమానమగు వేరే మంత్రమేమున్నది.

పద! నడువుము ముందుకు సాగుము. – మార్గమును ఆలోచించుచు అలిసిపోకుము. అట్లయిన ప్రయాణమే సాగించలేవు.

❖❖❖❖❖

మొదట ఎవడు ముందడుగు వేసి



మార్గమును చూపునో ఆతడే నాయకుడు. కేవలము వట్టి మాటలచే ఎవడైనను నాయకుడు కాగలడా?

ముందు నీ సర్వస్వమును పరులకై ఉన్నంతలో ధారవోయుము. పదిమంది కొరకు ప్రాణములనిమ్ము మరియు పరుల దోషములను దోషములుగా చూచుటమరచిపొమ్ము. సేవయందు ఆత్మార్పణము చేయుము అప్పుడే నీవు నాయకుడవు; అప్పుడే దేశమునకు గుండెకాయవే; అప్పుడే దేశమునకు రాజువు, లేనిచోవట్టి మాటలచే నివన్నియు సాధ్యములు గావు.

నాయకుడవు కాదలచినచో

*సరళ సాధుత చరమ కౌశలము.



నేతృత్వముయొక్క అహంకారము విడువుము. ఆత్మస్తుతిని కూడ విడువుము. ఒరుల మేలుకై నీకున్న దంతయు ఫణముగా నొడ్డుము. ఏది శుభకరమో, సత్యమయమో దానినే ఆచరించి లోకమునకు చూపుము. ప్రేమతో దాని విషయమై లోకముకు చాటి చెప్పుము. వేలాది జనులు నిన్ననుసరించుట నీవే చూతువు.

❖❖❖❖❖

నిర్భరుడవై, సాహసము ఉత్సాహాతిశయముతోను పనిచేసుకుపొమ్ము. లక్ష్యముంచుము, నీ వలన నీకుగాని, ఒరులకుగాని కీడు కలుగనట్టి లక్ష్యముంచుము. చూతువుగదా సౌభాగ్యలక్ష్మి నీ యింటనే కట్టుబడి కదలకుండ ఉండిపోవును.



“వీరభోగ్య వసుంధరా” అనునది సత్యము. విశ్వాసము, నమ్మిక, త్యాగము – ఈ మూడును వీర లక్షణములు. పేరుప్రతిష్టలు ఆత్మోన్నతికి ఘోరఅంతరాయము. నీవొకింత ఉన్నతిని పొందితివేని ఎవరో యొక్కరు ఠాకూర్‌గా చేయుదురు. ఎవరో మహాపురుషునిగా అందురు. ఎవరో అవతారమని, యెవరో సద్గురువు అని ఇత్యాది అనెదరు. మరియు యెవరో సైతాన్‌వని, బద్మాష్, వృత్తివ్యక్తియని ఇత్యాదిగా అనెదరు. నిన్ను మహాపురుషునిగా మకుటము పెట్టినను, నిన్ను ప్రవక్తగా ప్రకటించినను లేదా నిన్ను మరియొకరు సైతాన్‌గా సందేహించినను దుర్మార్గునిగా దూషించినను, వృత్తి వ్యక్తియనినను నీ వెట్టి ఆనందమును లేదా ఆవేదనను పొందకుము.

పేరు ప్రతిష్ఠల ఆశతో నీ మనస్సు భక్తుని వలె ప్రవర్తించెనేని అందు కపటము దాగియున్నట్లే కనుక వెంటనే దానిని హతమార్చి బయటకు నెట్టివేయుము. అప్పుడే శుభము కలుగును. లేనిచో అంతయు చెడిపోవును.

జాగ్రత్త! వీనిలో దేనిపైనను ధ్యానముంచకు నీ పాలిటయివన్నియు భూతములే నీవువాటిపై దృష్టిపెట్టితివేని, అవి నీ మెడపై కూర్చొని సవారిచేయును. వాటిని వదిలించుకొనుట చాల కష్టము. అందుచే నీకు తోచిన విధముగా పనిచేసికొనిపొమ్ము, యేమైనా కానిమ్ము.

ఠాకూర్, అవతారము మరియు భగవాన్, మొదలగునవి అగుటకు కోరిక గలిగేనేని, నీవు నిశ్చయముగా మోసగాడవయ్యెదవు మరియు నోటితో వేయి పలికినను, కార్యరూపమున



నేదియు చేయజాలవు. నీకు అట్టికోరిక గలదేని వెంటనే త్యజించుము. లేనిచో అమంగళము నిశ్చయము.

నీవు "గురువు, ప్రవక్త లేక దేవుడ" నగుటకు వాంఛింతువేని నిశ్చయముగా నీవొక కపటివిగా లేదా వంచకునిగా తయారయ్యెదవు. అందుచే నోటి నెన్ని గ్రంథములు వల్లించినను, పలికినను, చేత చిల్లిగవ్వంత పనియైనను చేయజాలవు. నీ కట్టి వాంఛ కలదేని సత్వరమే దానిని నెట్టివేయుము; లేదా దురదృష్టము తప్పదు.

❖❖❖❖❖

నీవు ఎంతమేరకు సహజమగుదువో ప్రకృతి కానుకలిచ్చి నీకు అదే విధమైన



ఉపాధినినిశ్చయముగా నిచ్చును. నీకు అట్లే అధికారము గూడయిచ్చును. ఇది నిత్యము నీవు ప్రత్యక్షముగా దర్శించుచున్నావు సత్యమే కదా! ఇక నీకు కావలసినదేమి? కనుక మనస్ఫూర్తిగా యదార్థముగా నుండ ప్రయత్నింపుము. చదివి పై తరగతికి ఉత్తీర్ణత పొందనిదే విశ్వవిద్యాలయము వారు పట్టము నిచ్చి ఎవరినైనా గౌరవింతురా?

పొరపాటునైనా నిన్ను గూర్చి ప్రచారము చేసికొనకుము. నిన్ను గూర్చి ప్రచారము చేయుట కింకొకరిని అభ్యర్థింపకుము. అట్లయిన అందరు నిన్ను ద్వేషింతురు. నీ వనిన ఏవగించుకొని నీకు దూరముగా పోయెదరు.

నీకేదైనను ఒక నిజము తెలిసినచో అది



శుభకరమైనదని నీకు తోచిన యెడల దాని గూర్చి శక్తివంచన లేకుండ నిండు హృదయముతో చెప్పుము. దానిని అందరు తెలిసికొనవలెనని వేడుకొనుము. అందరికి దాని సంగతి మనవి చేయుము. అర్థమై బోధ పడినచో నీ మాట మన్నించి నిన్నందరూ అనుసరింతురు.

నీవు వాస్తవముగా సత్యమును దర్శించి అర్థము చేసికొంటివేని అది తప్పక నీ మనోవాక్కాయ కర్మలందు స్పష్టముగా కానవచ్చును; అట్టిది అప్రయత్నముగనే బయటపడును. దానిలో నిన్ను నీవుగా గోల్పోవువరకు. నీవు స్థిరముగా యుండలేవు. చీకటి ఎన్నడైనను సూర్యుని ఆచ్ఛాదింపగలదా?

❖❖❖❖❖

నీలో సత్యము లేనపుడు నీ వెన్ని చెప్పినను, వేయి యుక్తులు, చమత్కారములు ప్రదర్శించినను, వేయి భంగుల నటించినను, నీ శీలమున గాని, మనమునగాని, వాక్యమునగాని దానిజ్యోతి ఎన్నడూ భాసింపదు. సూర్యుడు లేనపుడు అనేక వేల దీపములైనను చీకటిని పోగొట్టజాలవు.

సత్యమును ప్రచారము చేయుటకు పోయి ఎవడు తనమహత్తు గురించి చెప్పునో, మరియు సదా తనను గొనియే వ్యస్థుడగునో, వివిధ ఏర్పాట్లు చేసి తన సౌందర్యము నినుమడింపచేసికొన యత్నించునో, ఎవని ప్రతి అంగమునందు అహంకారము మూర్తీభవించి యుండునో ఎవని ప్రేమలో అహంభావము,



మాటలందు అహంభావము, దైన్యమున అహంకారము, విశ్వాసమున, జ్ఞానమున, భక్తిలో, సత్యమును ప్రచారము చేయుటకుపోయి, ఎవడు తన మహత్తు గురించి చెప్పునో మరియు సదాతనను గొనియే వ్యస్థుడగునో, మరియు నానా విధముల విధి విధానములచే, తనను సుందరముగా కనబరుచదలచునో, యెవరి ప్రత్యేక అంగసంచాలనముల తళుకు బెళుకునందు అహంకారము ఉట్టి పడునో, యెవరి ప్రేమయందు అహంకారము మాటలో అహంకారము దీనతయందు అహంకారముండునో, విశ్వాసమున జ్ఞానమున భక్తిలో నమ్మకములో అహంకారము నిండియుండునో అట్టి వ్యక్తి వేయిమంది పండితుల సమానుడైనను అతడు భక్తి,



జ్ఞానముల గూర్చి యెంత చెప్పినను నిశ్చయముగా నాతని నొక కపటిగా నెరుంగవలెను. అట్టివానికి చాలదూరమున నుండుము. వాని మాటలు వినకుము ఏ విదముగానైనను వాని హృదయమున సత్యముండదు, మనస్సులో సత్యము మృగ్యమైనపుడు భావమెట్లు వచ్చును? అతనిలో సత్యానుభూతి ఎట్లు కలుగును?

ప్రచారము చేయుటలో అహంకారము గలదేని అది యదార్థ ప్రచారమునకు అంతరాయమే కలిగించును. నిజమైన ప్రచారకుడు పొరపాటునైన తన గొప్పతనము గూర్చి చెప్పుకొనడు. శరీరము ద్వారా సత్యమునే అనుసరించును. మనస్సు సత్‌చింతయందు మగ్న మగును. అటులనే నోటితో



భావానుయాయి సత్యము యొక విషయమునే పలుకును. అతడు తన భావములను దాని ననుసరించే వ్యక్తము చేయును. సత్యమును బోధించును.

ఎవరైనా విశ్వాసముతో సగర్వముగా సత్యము గూర్చి పలుకుచున్న కరుణాత్మక విషయములు చెప్పుచు ఆనందము చేతను, అణకువతో వివశుడైపోవునో, ప్రేమచే నుద్రిక్తుడై అందరిని పిలచి కౌగిలించుకొనునో, తన మహత్తు నెవరైనా ప్రశంసించినప్పుడు, దానిని స్వీకరించడు. కాని దీనుడై, మ్లానుడై, భగ్నహృదయుని వలెను అగును. అతని ఉజ్జ్వల సత్యమున్నదనుట నగ్న సత్యము. అతని సాధారణ ప్రవర్తనమందు కూడ సత్యము

ప్రస్ఫుటితమగును.

✤✤✤✤✤

నీవు భక్తియను తైలములో జ్ఞానమను వత్తిని నానబెట్టి సత్యజ్యోతిని వెలిగింపుము. చూతువుకదా నిన్నెన్నియో మిడుతలు, కీటకములు జంతువులే కాక ఎందరో జనులు పరివేష్టింతురు.

ఎవడు సత్యమును గూర్చియే చింతించునో కేవలము దాని గూర్చియే మాట్లాడునో, (యాజనము) చేయునో సత్యమనిన భక్తి కలిగియుండునో అతడే యదార్ధమైన ప్రచారకుడు.

ఆదర్శమున ప్రగాఢ విశ్వాసము కుదరనిచో



దానియందు నిష్ఠ కూడ కుదరదు. భక్తి కూడరాదు. మరి భక్తిలేనిచో ఏటుల కలుగును? జ్ఞానమేమి కలుగును? అతడేమి ప్రచారము చేయును?

యదార్ధమైన సత్యప్రచారకుని తన అహంకారము ఆదర్శమునందు కలిగి యుండును. కపట ప్రచారకుడు స్వాతిశయ ప్రచారమున గర్వము కలిగియుండును.

నీకు ఏది శుభముగా దోచునో, సత్యమని స్ఫురించునో, దేనిని వ్యక్తపరచుటకు నీ హృదయము వ్యాకులమగునో నిన్ను ఎవరేమన్నను నీ మనస్సు నందుఎట్టి ప్రభావము కలుగదు, పొంగక, కృంగక, నిశ్చలత్వము కలిగియుండి. కాని మనుజుడు సత్యముఖి అగుటను చూచి



ఆనందము పొందును. అప్పుడు అదియె ప్రచారమనబడును.

సరియైన విశ్వాసము, నిర్భరత మరియు భక్తి లేనిచో నీ వెన్నటికీ యదార్ధమైన ప్రచారకుడవు కాలేవు.

✤✤✤✤✤

ఎవడు తన ప్రచారము చేసికొనునో తనకు తాను ఆత్మవంచనచేసుకొనును. సత్యము లేక ఆదర్శమున ముగ్ధుడై వాటిని గూర్చి చెప్పునో యతడు యదార్ధముగా ఆత్మ గూర్చి ప్రచారము చేయునట్లేయని తెలిసికొనవలెను.

యదార్ధ సత్యప్రచారకుడే ప్రపంచమునకు వాస్తవమైన మంగళకాంక్షీ. అట్టి మహాత్ముని



కరుణచే ఆత్మోన్నతిని సాధించిన ప్రజలసంఖ్య కొక అవధి కలదా?

సత్యము లేక ఆదర్శమున ముగ్ధుడవు కమ్ము. హృదయమున భావము స్వయముగా పెల్లుబుకును ఇక అదె భావమున ప్రేరేపింపబడి ఎందరికి ఎంత ఉన్నతి కలుగునో దానికి హద్దులేదు. ఆ యనుభూతిచే ప్రేరేపింపబడి యెందరో ఉద్ధరింపడెదరు. ప్రగతిని సాధించెదరు.

గురువగుటకు వాంఛింపకుము. గురువు ననుసరించుటకు ప్రయత్నింపుము. గురువు ననుసరించినవాడే యదార్ధముగా సాటి జీవుల నుద్ధరించును.

✤✤✤✤✤

దేహమున్నంతవరకు అహంకారము పోదు. మనస్సులో భావము లున్నంతవరకు అహంభావము పోదు. కాని తన అహంను ఆదర్శము వదిలి యెవరు ఎంత Passive (స్తబ్ధత) అగుదురో వారు నిరంహకారులు మరియు ఉదారులు.

ఎంత నిగర్విగా నుండిన అంత మంచిది. ఆదర్శమున అహంకారము కల్గియుండుట మంగళప్రదము.

పరమపితయే నీకు గర్వ కారణమగుగాక! ఆయన యందే నీవు బ్రహ్మానందము ననుభవించుము.

అసత్య ఆదర్శమున నీవు అహంకారము కల్గియుండకుము. అట్టి గర్వమును



కలిగియుందువేని నీ అహంకారము మరింత చిక్కబడును.

ఆదర్శమెంత ఉన్నతమైన, ఉదారమైన అంత మంచిది. ఏమనగా నీ ఆదర్శమెంత ఉన్నతమైన, ఉదారమైన నీవు కూడ అంత ఔన్నత్యమునకు, ఔదార్యమునకు పెరిగెదవు లేదా ఎదిగెదవు.

❖❖❖❖❖

ఎప్పుడైన మనుష్యులు నీకు ప్రణామము చేసినప్పుడు ఏమి ఆపదలేదు. కాని మౌఖికముగా ఒకటి రెండుసార్లు వద్దనిన మంచిది. మనస్సులో ఎట్టి విశేష భావములేనిచో మంచిది. మనస్సులో దొంగ వలే నేను గొప్పయనే భావము ప్రవేశించితే, శీఘ్రమే, సావధానుడవగుము, లేదా



నిశ్చయముగా అధఃపతనము పొందెదవు.

ఇంకను నిన్నెవరైనను నమస్కరించినచో అణకువతో నీ శిరస్సు క్రిందికి వంగునేని సేవ గైకొనుటకు నీ మనస్సు సుతరాము అంగీకరింపదేని పైగా సేవచేయుటకే అన్ని వేళలందు ఉరుకునేని, ఆదర్శము గూర్చి పలుకునపుడు హృదయము సంతోష భరితమగునేని భయమెందుకు? నీవు బ్రహ్మానందము యొక్క ఒడిలోనున్నట్లే. ఇంకను ఆ ఆనందానుభూతి పొందుటకు మరింత ప్రయత్నము చేయుము.

❖❖❖❖❖

లత చెట్టుని చుట్టుకొని యున్నట్లు నీవు ఆదర్శమునకు చుట్టుకొని యుండుము.



ఆశయసిద్ధి కలుగును.

నీకు ఆదర్శము గూర్చి చెప్పినపుడు ఆనందము, దానిగూర్చి వినినపుడు ఆనందము, దాని గూర్చి భావన చేయునపుడు ఆనందము, నీ ఆదర్శమైన గురునాజ్ఞ పాలించుట యందానందము, వాని వాత్సల్యము నందానందము, వాని పరధ్యానమునందు కూడా ఆనందమును కలిగి ఆతని నామస్మరణతో హృదయము సంతోషముతో పై కుప్పొంగినచో నీవు ఔన్నత్యమును గూర్చి మరేవో చింతించనక్కఱలేదని నేను నిశ్చయముగా చెప్పగలను.

సద్గురు పాదారవిందముల నాశ్రయింపుము. పవిత్ర నామస్మరణ చేయుము.

సత్సంగము నందుండుము. "అట్లయిన నీవు ఔన్నత్యము సాధించుటకై అధిక ప్రయాసము, వ్యాకులత చెందనక్కరలేదు." అని వాస్తవముగా నేను చెప్పుచున్నాను.

నీవు భక్తి యను జలమును విడిచి ఆకర్షణము అనెడి ఇసుక తిన్నెలవైపు దూరముగా కదలిపోవద్దు. దుఃఖమనియెడు సూర్యతాపముచే ఇసుకతిన్నెలు వేడెక్కిపోయినచో తిరిగి వచ్చుట చాల కష్టమగును. వేడెక్కక మునుపే నీవు మరలి రాలేనిచో ఉష్ణ సైకతమున తపించి శుష్కించి మరణింపవలసినదే.

భావమునందే మనస్సు మొగ్గునట్లు ప్రయత్నింపుము. పతనముండదు; పైగా ముందుకు సాగిపోగలవు.



గురునను వర్తివై మెలగుము; నీ మనస్సు ననుసరింపకుము. ఉన్నతి నిన్ను ఏ విధమునను విడువదు.

మనస్సు ననుసరింపక వివేకము ననుసరింపుము. ఔదార్యము నిన్నెన్నడును విడువదు.

సత్యము నాశ్రయింపుము; కలుషమును అనుగమింపకుము. శాంతి నిన్నెప్పటికిని విడచియుండదు.

నీ హృదయ కుహరమున అణకువకు తావిమ్ము. అహంకారమననేమో మచ్చుకైన నీకు తెలియకుండును. అనగా అహంభావము నిన్ను స్పర్శించదు.

త్యజింపవలసిన దానిపై ఆసక్తిని గాని



అనుబంధమును గాని పెంచుకొనకు. అట్లయిన శోకవిముక్తుడవగుదువు.

❖❖❖❖❖

ప్రేమను గూర్చి ప్రార్థింపుము; హింసను దూరముగా పరిహరింపుము. లోకము నీయందు ఆకర్షింపబడి నీ కనుసన్నలందు మెలగును.

నీవు హృదయమున సన్యాసిగానుండుము; సన్యాసి వేషము వేసి ఊసరవిల్లి వలె అనేక రంగులు మార్చకుము.

నీ మనస్సు సత్యము లేక బ్రహ్మమునందు సదా చరించుగాక! కాషాయ దుస్తులు వేసికొని సన్యాసివలె నటింపకుము. విభూతి పూసికొని బైరాగివలె నుండకుము. కారణమేమన, మనస్సు



ఇట్టి యదార్థ వేషభాషలందు మొగ్గును. అనగా ఆసక్తి పెంచుకొనును.

అహంకారమును విడువుము. సత్ స్వరూపము నందుండగలవు.

పతితులకు పతితపావనుని సందేశమును వినిపింపుము. వారిలో ఆశ మొలపింపుము. ఔన్నత్యము నందుకొనుటలో వారిని ఏదియో ఒక రీతిని సహకరింపుము. నయముననో, భయముననో వారు బాగుపడునట్లు చూడుము. వారిని ప్రోత్సహింపుము. కాని వారు అదుపు తప్పకుండ త్రుళ్ళిపోకుండ క్రమశిక్షణకు లోబడి యున్నట్లు చూడుము.

నీ సర్వస్వమును నీ ప్రియునికి ధారవోసి ఆయనలో మునిగిపొమ్ము. ఎన్నడైన మీదికి

తెలిపోవు భయము కలదేని వెంటనే నీ శక్తిని ప్రేమను కూడదీసికొని జోరుగా లోనికి మునిగిపొమ్ము. నిన్ను నీవు గోల్పొమ్ము. అప్పుడు నీ ప్రియుడెంత సుందరాకారుడో, నిన్నెంత గాఢముగా ఆలింగనము చేసికొనెనో నీకు తప్పక తెలియును.

లోకాపవాదము, అపహాస్యము, బంధుప్రీతి, స్వార్థహాని, అనాదరము, స్వజన లేక పరుల వలన దూషణము – ఏదైన నిన్నూ నీ ప్రియుని నుండి దూరము చేసినచో నీ ప్రేమ యదార్థమైనది కాదు కదా? అని భావింపుము.

ఏదేని ఒక విషయము నేడు బోధపడినది; మరల రేపు బోధపడలేదు; కఠినముగా నున్నది. అని పలికి జిత్తులమారి నక్కవలె తయారు



కాకుము. కారణమేమన నిమ్నజాతి ప్రాణులు కూడ ఒకమారు తెలిసికొన్న విషయమును మరల మరచిపోవు. అందుచే ఇట్లు పలుకుట బుద్ధి చాపల్యము లేక దౌష్ట్యమును ప్రదర్శించుటయే యగును.

నేడు ఉపకారము పొంది, రేపు స్వార్థముచే కండ్లు కానని వాడవై అపకారము పొందినట్లు నటింపకుము. ఇంతకంటె నీచమైన దింకొకటి కలదా? ఎవరినైనా అడుగుము.

మూర్ఖుడు కానిచో ఎవడును ఉపకారిని ద్వేషించుటకు ప్రేరేపింపబడడు.

ఉపకారి ఉపకృతునిచే కీడు పొందునో అప్పుడు “మూఢ అహం” కృతజ్ఞత యనెడి త్రాడును త్రెంచి దంభకంట కాకీర్ణమైన మృత్యు



పథమును విడిపించును (ఉమ్మక్తుని చేయును)

ఆశ్రితుల అపఖ్యాతి కారణముగ ఎవ్వరేని ఆశ్రయమును హేయభావముతో చూచినచో విశ్వాస ఘాతుకత్వము వారిని వెంబడించియే యుండును.

ప్రియుని ప్రేమింపకుండుట, ప్రియునికై శుభ కార్యకలాపములు చేయకుండుట, ఎన్నడైనా ప్రేమ చిహ్నములు కానేరవు.

ప్రియుని కొరకు ఏమీ చేయుటకు వాంఛింపక ప్రియుని మిక్కిలి ప్రేమించుట యనునది ఇత్తడితో తయారైన బంగారు పావురమని చెప్పినట్లే యుండును. స్వార్థబుద్ధియే పై విధమైన ప్రేమను చూపును. అందుచే అట్టి కపట ప్రేమపట్ల జాగ్రత్తపడవలెను. లేదా విపత్తు



కలుగుటకు ఎక్కువ అవకాశములున్నవి.

ప్రేమించుచున్నావా? అయితే ప్రియుడు నీపై అధికారము చూపినపుడు, ఒత్తిడి చేసినపుడు, శాసించినపుడు, అవమానించినపుడు, కోపముగా కానవచ్చినపుడు, నిర్బంధించినపుడు నీకు సంతోషము కలుగకుండ పైగా విపరీతము జరిగినను, నీ ఆనందము అదృశ్యమైనను నిశ్చయముగా నీవు మోసగించెదవు! మోసపోయెదవు కూడ అని నేను చెప్పగలను. ఎన్ని రోజులు యిలాయుండగలవు? యిప్పుడైన సావధానుడవు కమ్ము.

ప్రేమయొక్క మోహము, బాధపొందినప్పుడే పెరుగును. ప్రేమించినవాడు అత్యాచారము లొనరించినను, ద్వేషము మొలవనీయదు.

వియోగమున ప్రేమ మరింత దృఢపడును. మనుష్యుని మూఢునిగా మారనీయదు. సదా అసంతృప్తితో నుండును. ఒకమారు స్పర్శించిన మరి విడువదు. వికారము నొందదు.

కామము యొక్క మోహము బాధయందు క్షీణించును. కామము యొక్క అత్యాచారము నుండి, లేదా ఎట్లా కోరుకుందురో అట్లా దొరకనప్పుడు ద్వేషము, విచ్ఛేదనమునందు మరుపు మనుష్యుని కాపురుషుని మరియు, మూఢునిగా తయారు చేయును. భోగమునందు తృప్తి మరియు విషాదము ఎల్లప్పుడు ఉండవు. పరివర్తన చెందుచుండును. ప్రియుని అత్యాచారము వలనగాని, అనుకొనినట్లు (ఆశించినట్లు) జరుగనపుడు కాని ద్వేషము



కలుగును. వియోగమున ప్రియునిపట్ల మఱపు దెచ్చును. మనుష్యుని కాపురుషునిగానో, మూఢునిగానో మార్చును. భోగమునందు తృప్తి గాని, నిస్పృహగాని చిరకాలముండదు. ఇంకను ఇది మారుచుండును.

గౌరవనీయుడవు కమ్ము. కాని గర్వివి కాకుము.

ఒకవేళ ముగ్ధుల చేయుదలచితివేని సంపూర్ణ భావముచే ముగ్ధుడవు కమ్ము.

సుందరుడవగుటకు మనసు గలదేని కురూపిలో కూడ అందమును తిలకింపుము.

జీవితము యొక్క సొగసు, పరమార్థము, ఏకోపాసన యందు తీవ్రత క్రమానుగతి యందు



గలవని తెలియునది.

అనేకమును ప్రేమించుట ఏకోపాసనను విచ్ఛిన్నము చేయజాలనిదైనచో ఆ ప్రేమయే ప్రేమకు సోదరి యని చెప్పబడును.

మంచి చెడు ఆలోచనలతో నాశనమగుటకంటె సత్ యందు (గురునియందు) ధ్యానముంచి జీవనయాత్ర సాగించుట శుభకరము. నిశ్చయముగా విజయసిద్ధి కలుగును.

దౌర్బల్యదశలో అందము, బలముల గూర్చి చింతింపుము. అహంకారము పైబడుచున్న దశలో ప్రియుని, అణకువను గూర్చి భావింపుము. మానసిక ఆరోగ్యము కలవరము చెందక నిశ్చలముగ నుండును.



దోషముల జూచి దుష్టుడవుగాకుము. నిన్ను ఆనుకొని నీ అండదండ లందున్న వారిని దుష్టులుగా మార్చకుము.

భగవంతునికి అర్పింపుము! కోరకుము. లభించినచో ప్రసాదముగా భావింపుము ఆనందము జెందుము.

అతని సంకల్పమునకు తలనొగ్గుము. వానిని నీ సంకల్పాధీనునిగ చేయ ప్రయత్నింపకుము. కారణము నీ కాతడొక్కడే సుందరుడు.

కలిసి యుండవలెనను ఆతురతను, తీవ్ర వాంఛను ఎన్నడూ విడువకుము. అట్లయిన వియోగములో కలుగు బాధ తీయగానుండదు. పైగా దుఃఖములో శాంతిని పొందజాలవు.

ఒకనిపై నీ భావన, క్రియ, అనుభూతి ఎంతో నీ అనురక్తి, మోహము ప్రేమ కూడ అతనిపై నంతేయని భావింపుము.

నీ సర్వస్వము నెవరి పాదముల మ్రోల సమర్పించితివో అతడే నీ దేవుడు. ఆతడే నీ పరమ గురువు.

*****

ఏ రీతిని చేసి ఏమి పొందదగునో అట్లు చేయక దాని గూర్చి విచారింపవద్దు.

''చేయుటకు ముందే విచారించుట'' అనునది అలభ్యమును పిలిచి తెచ్చుట యగును.

ఏదియైన పొందుటకు ముందు దానినెట్లు పొందవచ్చునో తెలిసికొనవలెను. ఆ పిమ్మట



ఖచ్చితముగా అట్లే చేయవలెను. కష్టపడకుండ లేదా అప్రయత్నముగా ఒక వస్తువు లభింపలేదని కలత చెందుటకంటే మించిన తెలివి తక్కువతనము ఇంకొకటి గలదా?

నిశ్చయముగా తెలిసికొనుము – "చేయుటయే పొందుటయొక్క తల్లి."

క్రియ (చేయునది) కూడ కోరిక ననుసరించియే యుండిన విజయము లభించును.

మనుష్యుడు కోరిన శుభము అతడు అలవాటు పడిన నమ్మకముల వెనుక గుప్తముగా దాగి యుండును. ఆతడు (భగవంతుడు) ప్రసాదించిన శుభమునకు, ఆనవాయితిగా వచ్చు మూఢ నమ్మకములకు ఎప్పుడు సంఘర్షణ



యేర్పడునో అప్పుడు మంగళ ప్రదాత దండింపబడును. అందుచే రక్షకుడు స్వదేశము నందే అపఖ్యాతి పాలగును.

ప్రత్యక్షమును అవజ్ఞలేక అగ్రాహ్యముగా భావించి పరోక్షమును ఆలింగనము చేసికొన దలచిన వారిని ప్రకృతి ధిక్కరించును.

ఎవరికి ప్రత్యక్షము పరోక్షముచే ఆధిక్యము చేయబడుటయో లేక అధఃకరింపబడుటయో తోచునో వారు మోసగింపబడెదరు.

*****

వృద్ధిపొంది ఏది సర్వముగా రూపొంది నప్పటికి వికారము (మార్పు) నొందకయుండునో అదియే బ్రహ్మము.



ప్రపంచ సమస్త సంపదలు జ్ఞానము, ప్రేమ, కర్మ – ఎవరితో అప్రయత్న జనితములో, ఎవరిపై ఆసక్తి గలిగిన విచ్ఛిన్న మానవజాతి, ప్రపంచము నగల అనేకత్వము ఒక గొప్ప పరిష్కారమును పొందగలవో ఆతడే మనుష్యులకు ఉపాస్య దైవము.

భగవంతుని తెలిసికొనుట అనగా సమస్తమును తెలిసికొనినట్లే.

ఒక సజీవ ఆదర్శమునకై ఎవరి తీవ్ర, కర్మ మయ ఆసక్తి, కాలము శూన్యము అధిగమించి యుండునో అట్టివ్యక్తి తనను సహజముగా భగవంతునిగా మలచికొనినట్లే. ఎవని సాహిత్యము, వేదాంతము, శాస్త్రము మనస్సున గల విచ్ఛిన్న పాపపుణ్య సంస్కారములను ఛేదించి

తన ఆదర్శమునందే సార్థకతను పొందినదో ఆతడే యదార్థమైన గురువు.

ఎవరి మనస్సు ఒకనిపైనే ఆసక్తిని పెంచు కొనియున్నదో లేదా సత్యమునందే అనుబంధము పెంచుకొనియున్నదో ఆతడే సాదువు. ఆమెయే సాధ్వీ.

ఆదర్శమునందు మనస్సును లెస్సగా విడిచి పెట్టుబడునో దానినే సన్న్యాసమనబడును.

మన స్సేదేని విషయమునందు సంపూర్ణ మైన తల్లీలతను (నిమగ్నతను) పొందుటకు దీర్ఘ ధ్యానము లేక సమాధి యందురు.

నామోచ్చారణ, మరియు దాని ఆవర్తన మనుష్యుని నిశితము చేయును. ధ్యానము



ప్రశాంతముగా నుంచును; గ్రహణ యోగ్యతను ప్రసాదించును.

ధ్యానమనగా ఏదియో ఒక ఆలోచనా సరళిని (చింతాధార) పట్టియుండుట. ఒకే ఒక్క ఆలోచనను పట్టి యెట్టి ఇతర ఆలోచనలు మరొక వైపు నుండి లాగినను, వానికి తావీయక, ఆలోచననను మధ్యలో తెంపు చేయక ఎడతెగకుండ కొనసాగించుటయే ధ్యానముగా భావించునది.

అసంతుష్టి పొందుట యనగా చెల్లాచెదురై పోవుట.

నిశితముగా నుండుము. కాని నెమ్మదిగా నుండుము. సమస్తమును అనుభవింపగలవు.



ఒకే ఒక్క దానియందు ఆసక్తి లేక ఏకాగ్రత కలిగిన అభీష్టమునే యోగమందురు.

దేనివలనైన ఎదిరింపబడినపుడు ఏది తనను సమర్థింప వాంఛించునో అదియ అహం (Self) అహంను బలపరచుట యనగా ఇతరులను తెలిసికొనకపోవుట.

ధ్యానబలమున అర్థవంతములైన సమస్యా పరిష్కారమును కన్గొని తృప్తి పడినవారే ఋషులు.

మనస్సు యొక్క అనేక రకముల పోకడలను, ముడులను (సంస్కారముల) విప్పి సమాధానపరచి ఒకనిలో – ఏకములో – సార్థకమగుటయే ముక్తి.

ఏ భావములు, కార్యకలాపములు మనిషిని



కారణము వైపు త్రోవజూపునో అవియే ఆధ్యాత్మికత.

ఏ నిర్ణయమువలన అంతర్గత కారణము వికసింప వీలు కలుగునో అదియే నిజమైన తీర్మాణము విచారము.

ఏ విశ్లేషణ వలన లక్ష్య వస్తువుయొక్క యదార్థ స్వరూపము నిర్ణయమగునో అదియే ఉపపత్తి యుక్తి.

ఏదేని పనిచేసి ఆలోచన ద్వార దాని మంచిచెడ్డలను అనుభవించి ఏ తాపము వలన చెడుపట్ల విరక్తి కలుగునో అదియే పశ్చాత్తాపము.

ఎచ్చటికి పోయిన మనస్సులోగల ముడులు వీడునో అదియే తీర్థస్థలము.

ఏది ఆచరించిన అస్తిత్వము రక్షింపబడునో అదియే పుణ్యము.

ఏది చేసిన రక్షణనుండి పతితులయ్యెదరో అదియే పాపము.

దేనికి అస్తిత్వము, వికాసము గలవో అదియే సత్యము (Real).

దేనిని ధారణ చేయుటయందు మనోబలము అసంపూర్ణము గాదో అదియే సగుణము (అనంతము).

దేనిని ధారణచేయుట యందు మనస్సు తనను తాను గోల్పోవునో అదియే నిర్గుణము.

శాంతి! శాంతి! శాంతి!